జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 88 | శుక్రవారం 22 ఆగస్టు - 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## 18 వేల కోట్ల
## ప్రాజెక్టులను ప్రారంభించనున్న ప్రధాని మోదీ



ఆగస్టు 21(సందేశం టైమ్స్): భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ, ఢిల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్ధిస్ట్ సర్క్యూట్ ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు.అంతేకాకుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా – సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ ఏర్పడనుంది. ఈ బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది.

## సీసీఎల్ఏ లో 217 పోస్టులను
## మంజూరు చేసిన రేవంత్ సర్కార్



హైదరాబాద్, ఆగస్టు 21(సందేశం టైమ్స్) : సీసీఎల్ఏ (చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) లో 217 పోస్టులను తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో పాటు, 15 రెవెన్యూ మండలల్లో 189 పోస్టులను కూడా త్వరలో భర్తీ చేయనుంది. ఇక, కొత్తగా ఏర్పడిన 2 రెవెన్యూ డివిజన్‌ల కోసం 28 పోస్టులు మంజూరు చేసింది. ఈ మేరకు తెలంగాణ సర్కార్ ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ పోస్టులను ఆదిలాబాద్ జిల్లా, మహబూబ్‌నగర్, వనపర్తి, కామారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, నల్గొండ, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భర్తీ చేసేందుకు ప్రభుత్వం త్వరలో నోటిఫికేషన్ ఇవ్వనుంది.

## ఆ కాలేజీల్లో ఫీజుల పెంపుదలపై
## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్, ఆగస్టు21, (సందేశం టైమ్స్) : ఇంజనీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల నిర్ధారణకు ప్రస్తుతం ఉన్న నిబంధనల్లో సవరణలను చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కళాశాలల్లో బోధనా ప్రమాణాలు, నిబంధనలు పాటిస్తున్నాయా లేదా అన్న అంశాలను పరిగణలోకి తీసుకుని మాత్రమే ఫీజులు పెంచేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కాలేజీలు నాణ్యమైన విద్యా అందిస్తున్నాయా లేదా.. ఆ కాలేజీ విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్ ఎలా ఉన్నాయి. విద్యార్థుల హజరు శాతం ఎలా ఉంది. ఫేషియల్ రికగ్నిషన్ అమలు చేస్తున్నారా లేదా. ఆధార్ ఆధారిత పే మెంట్స్ చేస్తున్నారా లేదా. పరిశోధనలకు ప్రోత్సాహం ఉందా లేదా. ఆ కాలేజీకి జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు వచ్చాయా లేదా. తెలంగాణ ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నాయా లేదా అనే అంశాలను పరిగణనలోకి తీసుకొని ఫీజులను తెలంగాణ ప్రభుత్వం నిర్ధారించనుంది.

## మరోసారి కేటీఆర్‌పై
## మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు



వరంగల్, ఆగస్టు21(సందేశం టైమ్స్) : మాజీ మంత్రి కేటీఆర్ చేసిన కాంగ్రెస్ థార్డ్ క్లాస్ పార్టీ అన్న వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. పదేళ్లు అధికారంలో ఉండి... ఇప్పుడు అధికారం పోయేసరికి కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ముందు కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించి తర్వాత కేటీఆర్ మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. ఇవాళ(గురువారం) వరంగల్ నగర అభివృద్ధిపై పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు మంత్రి కొండా సురేఖ.ఇందుకోసం తాను తిరుపతి జేఈవో సలహా కూడా తీసుకున్నానని చెప్పుకొచ్చారు. టెక్స్‌టైల్ పార్క్, మామునూరు ఎయిర్ పోర్ట్‌పై సమీక్ష నిర్వహించామని తెలిపారు. ఎయిర్ పోర్ట్‌కు భూములిచ్చిన రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ. 34 కోట్లు వేశామని ప్రకటించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై డీపీఆర్ సిద్ధం చేశామని, అనుమతి రాగానే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఎయిర్ పోర్ట్ పూర్తయితే వరంగల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వరంగల్ బస్టాండ్ త్వరలోనే పూర్తి చేస్తామని మాటిచ్చారు. వరంగల్‌లో మొన్నటి వరదల్లో కొన్ని ఇళ్లు దెబ్బతిన్నాయని.. వారిని ఆదుకుంటామని మాటిచ్చారు. దేవాదాయశాఖ భూములను రక్షించడం తమ బాధ్యత అని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు

## తెలంగాణలో జర్నలిస్టుల పక్షాన బీజేపీ నిలబడుతుంది



హైదరాబాద్, ఆగస్టు21(సందేశం టైమ్స్): జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీతో సహా హౌసింగ్ సొసైటీలకు భూ కేటాయింపులను రద్దు చేస్తూ 2024లో ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను సుప్రీంకోర్టుడిస్మిస్ చేయడంతో తీవ్ర నిరాశ, నిస్ప్రుహల్లో మునిగిపోయిన జర్నలిస్టులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బాసటగా నిలిచారు. జర్నలిస్టులు ఎవరూ బాధపడవద్దని సూచించారు. జర్నలిస్టులకు బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈసారి రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది బీజేపీనేనని బండి సంజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా న్యాయ నిపుణులతో ముందుగానే చర్చించి జర్నలిస్టులందరికీ ఇండ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కకపోవడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అవకాశవాద రాజకీయాలే కారణమని విమర్శించారు. ఓట్లపై ఉన్న శ్రద్ధ జర్నలిస్టులతో సహా పేదవర్గాలను ఆదుకోవడం లేదని దుయ్యబట్టారు. అరుణాచల్ ప్రదేశ్ పర్యటనలో ఉన్న బండి సంజయ్ కుమార్ జర్నలిస్టుల పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసిన సమాచారం తెలుసుకున్న వెంటనే స్పందిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.

## సింగరేణి కార్మికుల కోసం
## పోరాటం



పెద్దపల్లి ఆగస్టు21(సందేశం టైమ్స్): తనకు పదవీ ఉన్నా, లేకపోయినా ప్రతి కార్మిక కుటుంబంలో సభ్యురాలిగా ఉంటూ సింగరేణి కార్మికుల సమస్యపై పోరాటం చేస్తానని తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ మేరకు సింగరేణి కార్మికులకు బహిరంగ లేఖ రాశారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్ కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల చట్టాలకు విరుద్ధంగా ఎన్నిక నిర్వహించారని మండిపడ్డారు. రాజకీయ కారణాలతోనే ఎన్నిక జరిగిందని వెల్లడించారు. సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే తనపై కుట్ర పన్నుతున్నారని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పరిణామాలు అందరికీ తెలుసు బీఆర్ఎస్ లో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసునని కవిత అన్నారు. పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రసంగంపై లేఖ రాశానని, అయితే తాను అమెరికా వెళ్లినప్పుడు లేఖను లీక్ చేశారన్నారు. తాను ప్రశ్నించడమే తప్పు అన్నట్టుగా కక్ష కట్టారని పేర్కొన్నారు. తాను టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్ష పదవిలో లేకున్నా ప్రతి కార్మిక కుటుంబంలో సభ్యురాలిగా ఉంటానని చెప్పారు.


## డీఎస్సీ మెరిట్ జాబితా.. అభ్యర్థులకు అలర్ట్




అమరావతి, ఆగస్టు21(సందేశం టైమ్స్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారదర్శకంగా డీఎస్సీ నియామకాలు చేపడుతోందని డీఎస్సీ-2025 కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులను పారదర్శకంగా నియమించడమే ప్రభుత్వ దృఢ సంకల్పమని వ్యాఖ్యానించారు. స్పోర్ట్స్ కోటా మెరిట్ జాబితా కూడా పూర్తి అయిన నేపథ్యంలో ఈ నెల 22వ తేదీన మెరిట్ లిస్ట్ విడుదల చేయడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. మెరిట్ లిస్ట్ జాబితా డీఎస్సీ అధికారిక వెబ్‌సైటుతో పాటు జిల్లా విద్యాధికారి వెబ్‌సైటులో కూడా ఉంచుతామని తెలిపారు.అభ్యర్థులు ఈ వెబ్‌సైట్స్ నుంచి మాత్రమే సమాచారం పొందాలని సూచించారు. వివిధ కేటగిరీలకు సంబంధించిన పోస్టుల నియామక ప్రక్రియలో భాగంగా 'జోన్ ఆఫ్ కన్సిడరేషన్' లోకి వచ్చిన అభ్యర్థులకు తమ వ్యక్తిగత లాగిన్ ద్వారా కాల్ లెటర్ అందించబడుతుందని క్లారిటీ ఇచ్చారు. సదరు అభ్యర్థులు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఇటీవల తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రం, గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించిన మూడు సెట్ల జిరాక్స్ కాపీలు, 5 పాస్‌పోర్టు సైజు ఫొటోలతో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. వెరిఫికేషన్‌కు హాజరు కావడానికి మునుపే సంబంధిత సర్టిఫికెట్లను వెబ్‌సైట్స్‌లో అప్‌లోడ్ చేయడం తప్పనిసరని డీఎస్సీ-2025 కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

## కెన్‌స్టార్ నుంచి 5 స్టార్ ఎయిర్ కూలర్లు

హైదరాబాద్ ఆగస్టు21(సందేశం టైమ్స్): వచ్చే వేసవి కాలం సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని కెన్‌స్టార్ ఇప్పటి నుంచే కొత్త ఉత్పత్తులపై దృష్టి పెట్టింది. తొలిసారి 5-స్టార్ బిఇఇ రేటెడ్ శక్తి సామర్థ్య ఎయిర్ కూలర్‌ల శ్రేణిని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. వీటిని ఐదేళ్ల వారంటీతో అందించనున్నామని కెన్‌స్టార్ సిఇఒ సునీల్ జైన్ తెలిపారు. ఇది ఇంధన ఆదాలో తమ అచంచలమైన నిబద్ధతకు నిదర్శనమన్నారు.


Skill India
తెలంగాణ ప్రభుత్వం
ఉపాధి మరియు శిక్షణ శాఖ
అడ్వాన్స్‌డ్ టెక్నాలజి సెంటర్
ప్రభుత్వ ఐ.టి.సి. / ఐ.టి.ఐ. హుజూర్‌నగర్.
జిల్లా సూర్యాపేట - 508 204.
Industrial Training Institute
Admission Website
Govt ITI Huzurnagar Location
ఐ.టి.సి./ఐ.టి.ఐ. అడ్మిషన్లు జరుగుతున్నవి
వెబ్ సైట్: https://iti.telangana.gov.in
ఐ.టి.సి./ఐ.టి.ఐ.లో చేరండి - తక్షణమే ఉపాధి పొందండి - దేశ అభివృద్ధికి తోడ్పడండి.

| క్రమ సంఖ్య | ఎ.టి.సి కోర్సు వివరములు | అర్హత | కాలవ్యవధి | సీట్లు |
|---|---|---|---|---|
| 1 | మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ & ఆటోమేషన్ | SSC పాస్ | 1సం॥ | 40 |
| 2. | ఇండస్ట్రియల్ రోబోటిక్స్ & డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ | SSC పాస్ | 1సం॥ | 40 |
| 3. | ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ | SSC పాస్ | 1సం॥ | 20 |
| 4. | వర్చువల్ అనాలసిస్ & డిజైనర్ (ఎఫ్.ఇ.యం) | SSC పాస్ | 2సం॥ | 24 |
| 5. | సి.ఎన్.సి. మిషనింగ్ టెక్నీషియన్ | SSC పాస్ | 2సం॥ | 24 |
| 6. | మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికిల్ | SSC పాస్ | 2సం॥ | 24 |

Our Specilities
- Wide Building, Class Rooms, Practical Workshop
- Experianced Faculty
- Advanced Machinery & Equipments

Required Documents:
- SSC Memo
- Cast & Bonafied Certificate
- Transfer Certificate
- Aadhar Card
- Mobile & E mail.

OPPORTUNITIES:
Apprenticeship Training
Become an Entrepeneur / Self Prfession.
Employment in state Govt
Central Govt. and Other Organisations.

For More Details please Contact:
Principal: Janjirala Venkanna
Cell: 8919234137
Superintendent: V. Channaiah
Govt. ITI, Huzurnagar.
Cell: 9177683390, 9441993390

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ లోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో 2025- 27 విద్యా సంవత్సరానికి గాను వివిధ కోర్సులలో ప్రవేశానికై అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పాసై ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 28 లోగా ఆయా కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కొరారు. అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలు యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని, 4.0 ఇండస్ట్రీ మిషనరీ పై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్ ను ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు . ఇంతకుముందు ఎప్పుడు లేనటువంటి అత్యాధునిక మిషనరీ తో ఈ అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఈ ఏటీసీలలో ప్రవేశం పొందిన అభ్యర్థులు అత్యాధునిక మిషన్లపై పై పని చేస్తూనే పని నేర్చుకోవచ్చని, అనంతరం ఉద్యోగాలు లేదా సొంత వ్యాపారం చేసుకోవడానికి కోర్సులను రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన ఐటిఐలు ఇప్పుడు టెక్నాలజీ హబ్ లు గా మారాయని, మౌలిక వసతులతో ప్రపంచ స్థాయి ల్యాబ్ లు, టాటా టెక్నాలజీ సహకారంతో, అలాగే ప్రముఖ ఇండస్ట్రీల భాగస్వామ్యంతో వీటిని నిర్వహిస్తున్నట్లు చెప్పారు . ఆయా కోర్సుల వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ కోర్స్ లో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని , ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ లో 40 సీట్లు , ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ కోర్సులో 20 సీట్లు , వర్చువల్ అనాలసిస్ మరియు డిజైనర్ కోర్సు లో 24 సీట్లు , సిఎస్ సి మిషన్ టెక్నీషియన్ కోర్సులో 24 సీట్లు , మెకానికల్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులో 24 సీట్లు ఖాళీ ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పై పోస్టులలో ప్రవేశం పొందేందుకు అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు దరఖాస్తు తో పాటు, ఎస్ ఎస్ సి మార్కుల జాబితా,ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్,(టిసి) ఆధార్ ,కులం ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్, మొబైల్ నెంబర్ తో పాటు, ఈ-మెయిల్ అడ్రస్ ను తప్పనిసరిగా ఇవ్వాలని కలెక్టర్ వెల్లడించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన జిల్లాకు చెందిన, ఆసక్తి ఉన్న అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 28 లోగా వెబ్ సైట్ https://iti.telangana.gov.in ద్వారా పంపించాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9441993390 లేదా 8919234137 నెంబర్లలో సంప్రదించాలని కోరారు

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు




గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా ఎస్పీ కే నర్సింహాతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు లలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, మండపాలలో షార్ట్ సర్క్యూట్స్ జరగకుండా తగ్గిన జాగ్రత్తలు తీసుకోవాలని, పంచాయతీ అధికారుల,మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని,మండపాల వద్దకు రోడ్డు ఏర్పాటు చేయాలని,చిన్నపిల్లలకి వృద్ధులకి నిమజ్జనం వద్ద ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని,నిమజ్జనం అయిపోగానే వాహనాలు వెళ్లిపోయేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మున్సిపాలిటీలలో శోభయాత్ర ని నిర్వహించేటప్పుడు చెట్లు అడ్డ తగలకుండా కొమ్మలు తొలగించాలని, రోడ్లపై గుంటలు పుడ్చాలని,స్పీడ్ బ్రేకర్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని,భక్తులకు త్రాగునీరు వసతి కల్పించాలని,నిమజ్జనం చేసే ప్రదేశాలకు రూట్ మ్యాప్ తయారు చేయాలని,నిమ్మజనం చేసే ప్రదేశాలలో వాహనాలు ప్రవేశించేందుకు, బయటికి వెళ్లేందుకు వేరు వేరు రోడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.డివిజన్ స్థాయిలో, మండల స్థాయి లో ఆర్డీవోలు, డిఎస్పీలు తమ సిబ్బంది చే క్షేత్ర స్థాయి పర్యటన చేపించి తర్వాత కార్య చారణ రూపొందించుకోవాలని,ఎంపీడీవోలతో,గ్రామపంచాయతీ అధికారులతో జడ్పీ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి సమావేశం నిర్వహించి ప్రతి గ్రామంలో మండపాల వద్ద తీసుకోవాల్సిన చర్యలు అధికారులకు సూచించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పీహెచ్ సి సబ్ సెంటర్లు,ఏరియా హాస్పిటల్ లో, అత్యవసర సేవలకు తగినట్లుగా ఏర్పాటు చేసుకోవాలని నిమజ్జనం చేసే ప్రదేశంలో హెల్త్ క్యాప్ నిర్వహించాలని ఆదేశించారు. పెద్దలందరూ యువతకు పలు సూచనలు చేస్తూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. నిమజ్జనం చేసే ప్రదేశాలలో,మండపాలలో మహిళా భద్రతకే ప్రాధాన్యత ఇస్తామని,నిమజ్జనం చేసే ప్రదేశంలో హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేయాలని, నవరాత్రులు పాటు కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ పండుగను ఆహ్లాదకర వాతావరణం లో జరుపుకునే విధంగా సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఎస్పీ కే నరసింహ మాట్లాడుతూ ప్రజలను రక్షించేందుకు పోలీస్ శాఖ ముందుగా ఉంటుందని శాంతిభద్ర లకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ప్రతి ఒక్కరూ ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే దాన్ని తగినట్లుగా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది కాబట్టి పోలీస్ స్టేషన్లో గాని మొబైల్ ద్వారా గాని ఆన్లైన్లో ప్రతి మండపాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.నవరాత్రులలో ఎలాంటి సంఘటన జరగకుండా ప్రజల రక్షణ కొరకు కొన్ని నిబంధనలు ఉంటాయని,వాటిని ప్రతి ఒక్కరు పాటించాలని, ప్రతి మండపము వద్ద సీసీటీవీ ఏర్పాటు చేసుకుంటే చాలా మంచిదని,నిమజ్జనం రోజు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం సమయంలో నిమజ్జనం చేసుకుంటే అందరికీ సౌకర్యంగా ఉంటుందని సూచించారు. నిమజ్జనం రోజు డ్రైవర్లు ఒక వాహనానికి ఒక్క డ్రైవర్ని ఉంచుకోనేలా అదేవిధంగా మందు తాగకుండా, మొబైల్ ఉపయోగించకుండా,నెమ్మదిగా వాహనం నడిపే విధంగా చూడాలని,ఆరోజు కచ్చితంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటిస్తూ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ పండగ ఉన్నత్యాన్ని పెంపొందించేలా చూడాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.

అంతకు ముందు భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, విశ్వ హిందూ పరిషత్ సభ్యులైన కృపాకర్ , రుప్మా రావు, రాజేశ్వరరావు, నరసింహారావు,షేక్ ఫరూక్, పాండురంగ చారి,విజయ్ కృష్ణ,రవిచంద్ర మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా శాంతియుతం వాతావరణంలో నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని, నిమజ్జనం చేసే సద్దలచెరువు వద్ద ఏర్పాటు చేయాలని,మున్సిపాలిటీ ద్వారా శానిటేషన్ నిర్వహించాలని, ముఖ్యమైన ప్రదేశాల్లో విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు క్రేన్లు, లైటింగ్స్ ఏర్పాటు చేయాలని,రోడ్డుపై గుంతలు పూడ్చాలని,విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డుకి అడ్డంగా ఉన్న చెట్లను తొలగించాలని ఈ సందర్భంగా కోరారు.అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీవోలు, డిఎస్పీలు,మున్సిపల్ కమిషనర్లు,జిల్లా అధికారులు, శాంతి కమిటీ సభ్యులు,భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కృపాకర్, రుక్మా రావు,రాజేశ్వరరావు,రమేష్,ఉపేందర్,నరసింహారావు, జయ కృష్ణ, షేక్ ఫరూక్,రవిచంద్ర, ప్రభాకర్, విశ్వ హిందూ పరిషత్ సభ్యులు,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి.

లాంగ్ పెండింగ్ కేసులు, ఎబ్.బి.డబ్ల్యూ ఛేదనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి.

ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకొని, ఇన్వెస్టిగేషన్లో మెళకువలు నేర్చుకోవాలి.

ప్రజలకు అందుబాటులో ఉంటూ, వివిధ రకాల నేరాల గురించి అవగాహన కల్పించాలి


మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన.

జిల్లా ఎస్పీ. శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్.




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 21ఆగస్టు: మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా ఈ రోజు తేది: 21.08.2025 నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. గారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. అండర్-ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ మరియు ఎబ్.బి.డబ్ల్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇన్వెస్టిగేషన్ లో వేగం పెంచాలని ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని అధికారులకు సూచనలు చేశారు. పోక్సో, అత్యాచార కేసులలో వీలైనంత తొందరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని, అందుకు భరోసా సెంటర్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్లో ఏవైనా సందేహాలు ఉంటే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకొని, నివృత్తి చేసుకోవాలని, ఎన్.బి.డబ్ల్యూ పెండింగ్ కేసులలో సబ్-డివిజన్ పరిదిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పెండెన్సీ తగ్గించాలని అన్నారు. ఎస్.హెచ్.ఓ లు ప్రతిరోజు సిబ్బందితో మాట్లాడుతూ.. సిబ్బంది యోగక్షేమాలు తెలుసుకోవాలని, సిబ్బందికి సమస్యలున్నట్లైతే వెంటనే స్పందించాలన్నారు. మహిళా సిబ్బంది పట్ల మర్యాదగా నడుచుకోవాలని, పోలీసు స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యను ఓపిగ్గా విని, వారి సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయవలసిందిగా సూచించడం జరిగింది. ఎస్.హెచ్.ఓ లు తమ పరిధిలో గల అన్ని గ్రామాలను నెలలో ఒకసారైనా సందర్శించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ, మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల నేరాలు, ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. బ్లూకోల్ట్స్ మరియు నైట్ పెట్రోలింగ్ సిబ్బంది "ఫింగర్ప్రింట్ డివైస్" లను వినియోగిస్తూ.. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్స్ సేకరించాలన్నారు. నూతన చట్టాలపై సిబ్బంది, అధికారులు అవగాహన కలిగి ఉండాలని, చిన్నపిల్లల్ని విచారించేటప్పుడు చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్లో, సాధారణ దుస్తువులు దరించి, ఫ్రెండ్లీ వాతావరణంలో విచారించాలని అన్నారు. సబ్-డివిజన్ పరిధిలో 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం" నిర్వహిస్తూ కొత్త వ్యక్తులను గుర్తించాలని, సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయాలని అధికారులకు సూచించారు. ఇద్దరు అంతకంటే ఎక్కువ మంది కలిసి నేరం చేసినట్లయితే, వారిపై గ్యాంగ్ కేసులను నమోదు చేయాలని అన్నారు. గణేష్ చతుర్థి, మిలాద్-ఉన్-నబీ పండగలు ఏక కాలంలో వస్తుండటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా మండల కేంద్రాలలో పీస్ కమిటీ మరియు డిపార్ట్మెంటల్ కోఆర్డినేషన్ మీటింగ్స్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. సబ్-డివిజన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన త్వరితగతిన స్పందించడానికి "క్యూ.ఆర్.టి" (క్విక్ రియాక్షన్ టీం) లను ఏర్పాటు చేయాలని డీఎస్పీలకు సూచించారు. గణేష్ చతుర్థి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలని లౌడ్ స్పీకర్స్, మైక్స్ పరిమిత లిమిట్లో, నిర్దిష్ట సమయం వరకే వినియోగించేలా మండప యజమానులకు గైడ్ చేయాలని అధికారులకు ఎస్పీ గారు సూచించారు. గంజాయి స్మగ్లర్లపై జిల్లా కేంద్రం నుంచి నిఘా ఉంటుందని, అదేవిధంగా తమ తమ ఏరియాలో గల డ్రగ్ సెల్లర్స్, డిమాండ్స్ దారులను గుర్తించి కేసులు నమోదు చేయాలని ఎస్. హెచ్. ఓ. లకు సూచించారు. ప్రజలు "హ్యాక్-ఐ" అప్లికేషన్ గురించి తెలుసుకొని అప్లికేషన్ ద్వారా మనకు అవసరమైన సేవలను పొందవచ్చు అని జిల్లా ప్రజలకు సూచించడం జరిగింది. ఆన్లైన్ మోసాలు, మల్టీలెవెల్ మార్కెటింగ్ పై ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని మల్టీలెవెల్ మార్కెటింగ్ నిర్వాహకులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. గుర్తు తెలియని నెంబర్ల నుండి కాల్స్, వీడియో కాల్స్ చేస్తూ, పోలీస్ అధికారులం అంటే నమ్మరాదని ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే మొదటి గంట (Golden Hour) లోపు 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. https://www.cybercrime.gov.in/ పోర్టల్ నందు నమోదు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ అన్నీ కుల మతాలకు చెందిన పవిత్ర స్థలాలలో మరియు పరిశ్రమలలో తదితర ముఖ్యమైన ప్రాంతాలలో కమ్మునిటీ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా., ఇంటి రక్షణకై ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాలలో ప్రజలకు ఉపయోగపడే, వీధి రోడ్డుకు ఉన్న కెమెరాలను నేను సైతం కెమెరాలుగా జియో ట్యాగ్ చేయించే విధంగా వివిధ సంఘాల పెద్దలకు అవగాహన కల్పించాలని యస్.హెచ్.ఒ లకు సూచనలు చేశారు. అనంతరం వివిధ కేసులలో నిందితులకు జీవిత ఖైదు పడేలా వాదనలు వినిపించిన, పి.పి శైలజ, విజయ్ శంకర్ రెడ్డి, సత్యనారాయణ, రాజేశ్వర్ మరియు సూర్ రెడ్డి లను ఎస్పీగారు అభినందించి, సత్కరించడం జరిగింది. అదే విధంగా వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులను, సిబ్బందిని ఎస్పీ గారు అభినందించి, రివార్డ్ లు అందజేశారు.అనంతరం యస్.హెచ్.ఓ వాహనాలను తనిఖీ చేస్తూ. ప్రతి వెహికిల్ ను రెగ్యులర్ సర్వీస్ చేయించాలని, ఎలాంటి రిపేర్స్ ఉన్న తక్షణమే నివృత్తి చేస్తూ. వెహికిల్ పూర్తి స్థాయిలో కండిషన్ లో ఉండే విధంగా చూసుకోవాలని డ్రైవరులకు సూచించారు. ఈ వాహనాల తనిఖీలలో ఎఆర్ డియస్పీ నరేందర్, వెహికిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, అడ్మిన్ ఆర్.ఐ. రామారావ్ ఉన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి ప్రభాకర్, జహీరాబాద్ డియస్పి సైదా నాయక్, నారాయణ ఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి,సైబర్ క్రైమ్ డియస్పి వేణుగోపాల్ రెడ్డి, డీసీఆర్బీ డియస్పి సురేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్.బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, ఎస్.నాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రవి మరియు జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ డియంలో ప్రజా వినతులు



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 21ఆగస్టు సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ గురువారం నిర్వహించిన డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో భాగంగా పలువురు డిఎం ను ఫోన్లో సంప్రదించి పలు రూట్లలో బస్సును కొనసాగించాల్సిందిగా కోరారు. ఇందులో భాగంగా1. సిర్గాపూర్ నుంచి పిట్లం,2 బిజిలీపూర్ నుండి జోగిపేట,3 తడకల నుండి పిట్లం వయా బాన్సువాడ కామారెడ్డి వరకు,4 తడకల్ నుండి హైదరాబాద్, కంగ్టి నుండి లింగంపల్లి, కంగ్టి5 నుండి పిట్లం, నారాయణఖేడ్ నుండి జహీరాబాద్, మరియు6 బిబిపేట నుండి పిట్లం బస్సులను ప్రారంభించి కొనసాగించాలని కోరారు. దీంతో డిపో మేనేజర్ మల్లేషయ్య స్పందిస్తూ ప్రజల విజ్ఞప్తులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు

# సంపాదకీయం

## దేవనహళ్లి రైతుల విజయం స్ఫూర్తిదాయకం

బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈశాన్యంగా ఉండే దేవనహళ్లి తాలూకాలోని, చెన్నరాయపట్న మండలంలోని 13 గ్రామాల్లో ఏరో స్పేస్ పార్కు (వైమానిక ఆవరణ ప్రాంగణం) రెండోదశ నిర్మాణం కోసమని చెబుతూ 'కర్ణాటక ఇండస్ట్రియల్ ఏరియా డెవలప్‌మెంట్ బోర్డు' ద్వారా 1777 ఎకరాల సాగుభూమిని సేకరించటానికి కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టింది. భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం కర్ణాటక ప్రభుత్వం రెండూ కలిసి మొదటి దశ ఏరో స్పేస్ పార్కును దేవనహళ్లిలో స్థాపించాయి. ఇప్పటికే ఏరో స్పేస్ పార్కు మొదటి భాగానికి, ఫోక్స్ కంపెనీకి, అమెజాన్ ఇండియా ప్రధాన కార్యాలయానికి, బెంగళూరు ప్రపంచ వాణిజ్య కేంద్రానికి వేలాది ఎకరాల భూములను రైతుల నుంచి తీసుకున్నారు. అభివృద్ధి కోసం రైతులు మరిన్ని త్యాగాలు చేయాలని 2021 ఆగస్టులో అధికారంలో ఉన్న బీజేపీ ముఖ్యమంత్రి బీఆర్ బొమ్మై ప్రభుత్వం ఎయిరో స్పేస్ పార్క్ రెండవ భాగం నిర్మాణం కోసం భూసేకరణకు ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది.దీనికి వ్యతిరేకంగా ఈ ప్రాంత రైతులు 'భూ స్వాధీన విరోధి హెూరాట సమితి' పేరు మీద సమీకృతులై వివిధ వామపక్ష రైతు సంఘాల, ప్రజాస్వామ్యవాదుల సహాయ సహకారాలతో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. ఈ క్రమంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నారు. పోలీసులు రైతుల మీద వందల కొద్దీ క్రిమినల్ కేసులు పెట్టారు. ఈ ఉద్యమానికి ప్రజల నుంచి, వివిధ ప్రజా సంఘాల నుంచి, కళాకారుల నుంచి పెద్ద ఎత్తున సంఘీభావం లభించింది. ప్రకాశ్‌రాజ్ లాంటి సినీనటులు రైతులకు మద్దతుగా నిలబడ్డారు. రైతాంగ సమస్యలపై నిరంతరం ఆందోళన చేస్తున్న, మాధవరెడ్డి నాయకత్వంలో ఉన్న %ూ×ఖవీఖూ% అనుబంధ కర్ణాటక రాజ్య రైతు సంఘం రైతులు ఆందోళన చేస్తున్న చెన్నరాయపట్న ధర్నా స్థలం నుంచి పాదయాత్ర చేపట్టి, రైతులంతా మరింత పట్టుదలతో నిలబడాలని కోరింది. రైతులు విజయం సాధించే వరకు 1,198 రోజులు వివిధ దశలలో సాగించిన పోరాటానికి వివిధ రైతుసంఘాలతో కలిసి అండగా నిలబడింది.ఆగస్ట్ 2021లో ఏరో స్పేస్ పార్కు రెండవ దశ కోసం భూసేకరణకు సంబంధించి ప్రాథమిక నోటిఫికేషన్ వెలువడింది. ప్రభుత్వం నుంచి అధికారిక నోటీసులు జనవరి 2022 తొలి వారంలో వచ్చాయి. ప్రభుత్వం భూసేకరణకు నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత అధికారికంగా నిర్వహించాల్సిన గ్రామసభలను ఉద్దేశపూర్వకంగా నిర్వహించలేదు. 2022 జనవరి చివరలో, కేఐఏడీబీ జారీ చేసిన నోటీసులను తగలబెట్టడంతో రైతులు తమ నిరసనను ఆరంభించారు. ఫిబ్రవరిలో చెన్నరాయపట్న నుంచి డిప్యూటీ కమిషనర్ కార్యాలయం వరకు భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. 2022 ఆగస్టు 15న పోలీసులు జరిపిన లాఠీచార్జీలో రైతులు గాయపడ్డారు. 2022 సెప్టెంబర్ 15న బెంగళూరు ఫ్రీడం పార్క్ దగ్గర రైతులు ధర్నా చేశారు. అప్పటికి అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో రైతులు తమ నిరసనోద్యమాన్ని బెంగళూరుకు మార్చుకొన్నారు. 2023లో తాము అధికారంలోకి వస్తే బీజేపీ ప్రభుత్వం మొదలుపెట్టిన ఏరోస్పేస్ పార్క్ రెండవదశ భూసేకరణను ఆపు చేస్తామని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి సిద్ధరామయ్య దేవనహళ్లి రైతులకు హామీ ఇచ్చారు. కానీ ఆ హామీని నిలబెట్టుకోకపోవటంతో రైతులు మళ్లీ పోరుబాట పట్టారు.2025 జూన్‌లో సిద్ధరామయ్య ప్రభుత్వం భూముల కోసం రైతులకు ఇచ్చిన చివరి నోటిఫికేషన్ తరువాత, ఈ పోరాటం పెద్ద మలుపు తీసుకొన్నది. సంయుక్త హెూరాట కమిటీ ఇచ్చిన 'చలో దేవనహళ్లి' పిలుపులో పాల్గొన్న రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలపై పోలీసులు క్రూరమైన అణచివేతను ప్రయోగించారు. ముఖ్యమంత్రితో రెండు సమావేశాలు జరిగి, పోరాటం తీవ్రమవుతున్న దశలో ఈ నిర్బంధం జరిగింది. భూసేకరణను రద్దు చేయటం వలన వచ్చే న్యాయపరమైన అడ్డంకుల గురించి తెలుసుకోవటానికి 10 రోజుల సమయం కావాలని జూలై 4న జరిగిన మొదటి సమావేశంలో ముఖ్యమంత్రి కోరారు. అయితే 'ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్' కలగజేసుకొని, దేవనహళ్లి భూసేకరణ విషయంలో ఒక వివరణాత్మక ప్రకటనను విడుదల చేసింది. దాని ప్రకారం, భూసేకరణను ఆపటానికి కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి న్యాయపరమైన అడ్డంకులు ఉండవని స్పష్టంగా ప్రకటించింది.రైతులు దీర్ఘకాలికంగా సాగిస్తున్న పోరాటాన్ని పక్కదారి పట్టించటానికీ, వారి ఐక్యతను భగ్నం చేయటానికీ, ప్రలోభ పెట్టటానికి అధికారపక్ష నాయకులు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేశారు. తమ భవిష్యత్తుకు మూలమైన భూమిని వదులుకోలేమని, ప్రభుత్వం ఎరచూపిన తాయిలాలను రైతులు తిప్పికొట్టటంతో చివరికి ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. జూలై 15న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భూసేకరణను వెంటనే ఆపివేయాలని అధికారులను ఆదేశించక తప్పలేదు. నూతన ఆర్థిక విధానాలను అమలు చేయటంలో పాలక పార్టీలు పోటీపడి అదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను పెంచి పోషిస్తున్నాయి. ఆ విధానాలలో భాగంగానే గత బీజేపీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను దగా చేయాలని చూసినా, మూడు సంవత్సరాలు తమ భూముల కోసం రాజీలేని పోరాటం చేసి, రైతులు విజయం సాధించారు. అయితే ఇది తాత్కాలిక విజయం మాత్రమే. ఈ విజయం వెలుగులో కర్ణాటక రైతులు బడా కార్పొరేట్ శక్తుల నుంచి తమ భూముల రక్షణ కోసం మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలి.కర్ణాటక రాష్ట్రంలోని దేవనహళ్లి రైతుల భూ పోరాటం దేశవ్యాప్తంగా అక్రమ భూసేకరణలకు వ్యతిరేకంగా రైతులు సాగిస్తున్న పోరాటాలకు ఉద్యమ స్ఫూర్తిని, ఉత్తేజాన్ని అందిస్తున్నది. రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలో వేలాది ఎకరాలను సోలార్ విద్యుత్తు పరికరాల తయారీ కోసం అప్పజెప్పటానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ⁻

## సామాజిక సేవలో మరో ముందడుగు

## 3,77,500 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్




సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి సంగారెడ్డి జిల్లా: పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ బుధవారం నాడు పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ?3,77,500 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, తాము ఎదుర్కొంటున్న ఆరోగ్య మరియు ఆర్థిక ఇబ్బందుల్లో ఈ సహాయం ఎంతో భరోసాగా నిలుస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి, అలాగే తమకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న కాట శ్రీనివాస్ గౌడ్ కీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ – "ప్రజల కష్టాలను అర్థం చేసుకుని, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేయడం నా బాధ్యత. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉంది. న్యాయం, సంక్షేమం అందించడమే మా ప్రభుత్వ ధ్యేయం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## వర్షానికి కూలిన ఇల్లు




సందేశం టైమ్స్: సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి : సంగారెడ్డి జిల్లా పట్టిపల్లి మండలం సాయిపేట గ్రామంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి బిడకన్నె రాజు ఇల్లు కూలిపోవడం జరిగింది. ఇంట్లో ఉన్న సామాగ్రి, బియ్యం, పప్పుదినుసులు వర్షానికి తడిసిపోయాయి,రాత్రికి ఇంట్లో ఎవరు లేకపోవడం వలన ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు, ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు తమని ఆదుకోవాలని బాధితుడు ఆవేదన వ్యక్తపరిచాడు.

## అంత్యక్రియలకు హాజరైన

### -టీపీసిసి వైస్ ప్రసిడెంట్ పట్లోళ్ల సంగమేశ్వర్



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 21ఆగస్టు సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం లోని వట్పల్లి మండలం దుద్యాల గ్రామం చెందిన ఆప్తులు సీనియర్ నాయకుడు పట్లోల శ్రీశైలం గారు అనారోగ్యం ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకొని ఈరోజు టీపిసిసి వైస్ ప్రెసిడెంట్ పట్లోళ్ల సంగమేశ్వర్ వారి స్వగృహానికి వెళ్లి అంత్యక్రియలకు హాజరై పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యం గా ఉండాలని తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి వారితోపాటు మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్,యాదగిరి మాజీ జడ్పీటీసీ .మాజీ మార్కెట్ చేర్మెన్ దిగంబర్ రావ్ .వివిధ. మండలల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## మెన్యూ ప్రకారం మధ్యాహ్నం భోజనం వండాలి

### యన్.శంకర్ మండల విద్యాధికారి




సందేశం టైమ్స్ : సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి 21ఆగస్టు: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో గురువారం రోజున గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల రహేమత్ నగర్ మరియు ప్రభుత్వ ప్రాథమిక నెంబర్-3 పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.రహేమత్ నగర్ పాఠశాలలో తరగతి వారిగా విద్యార్థుల సబ్జెక్టులను పరిశీలన చేయడం జరిగిందని, మధ్యాహ్న భోజనం వండె వంటశాలను మరియు పరిసరాలను పరిశీలించడం జరిగిందని శుభ్రంగా లేని వాటిని వెంటనే శుభ్రపరిచాలని, విద్యార్థలకు ఇబ్బంది కాకుండా చూడాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం మెన్యూ ప్రకారం వండి వడ్డించాలని,వారానికి మూడుసార్లు గుడ్లు అందించాలని తెలిపారు. నెంబర్-3 పాఠశాలలో పరిసరాలు, పై కప్పు శు భ్రంగా లేవని, వాటిని శుభ్రం చేసి విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. పాఠశాలలో తరగతి గోడల పై గల బొమ్మల పెయింటింగ్ బాగుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం ఇన్కేషాప్ అలీ, ఇంచార్జీ హెచ్.ఎం మంగ, సిఆర్పి రాజేశ్వర్ మరియు టీచర్స్ పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా, కందుకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిందీ అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్న,

### - వై శారద,



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా టౌన్ ప్రతినిధి హిందీ సాహిత్యంలో పరిశోధన చేసినందుకు గాను, ఉ స్మానియా యూనివర్సిటీ, %ూ ం ణ% పట్టా ప్రదానం చేసింది. ఉస్మానియా యూనివర్సిటీ 84వ వార్షిక స్నాతకోత్సవ కార్యక్రమం, ఆగస్టు 19, 2025 నాడు, ఉస్మానియా యూనివర్సిటీ లోని, ఠాగూర్ ఆడిటోరియం లో జరిగింది.తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ ఛాన్సెలర్, శ్రీ జిష్ణుదేవ్ వర్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథిగా, ఇస్రో చైర్మన్, డాక్టర్ వి.నారాయణన్ విచ్చేశారు. మరియు ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్, ప్రొఫెసర్ కుమార్ మొలుగారం పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం లో విశ్వవిద్యాలయం, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు డిగ్రీ లు మరియు డిప్లొమాలను ప్రదానం చేశారు. వివిధ భాగాల్లో విద్యార్థులు సాధించిన, విద్య విజయాలను గురు చేస్తూ, ప్రతిభ కనబరచిన విద్యార్థులకు, పతకాలు మరియు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. అనంతరం వివిధ రంగాల్లో పరిశోధన చేసిన వారికి.పీ హెచ్ డీ పట్టాలు అందజేయడం జరిగింది.అందులో భాగంగా, శ్రీమతి, వై.శారద గారు, ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్, ప్రొఫెసర్ కుమార్ మొలుగారం చేతుల మీదుగా పీ హెచ్ డీ పట్టా అందుకున్నారు.

# విశాఖలో డేటా సెంటర్‌కు కేంద్రం సహకారం



విశాఖపట్నం, ఆగస్టు 21(సందేశం టైమ్స్): విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దీనికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని వెల్లడించారు. విశాఖలో డేటాసెంటర్ ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దానికి యాంకర్ కంపెనీగా గూగుల్ ఆసక్తి చూపుతోందని, దీనికోసం కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా సాయం కోరుతోందా? అంటూ అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ బుధవారం లోక్‌సభలో ప్రశ్నించారు. అశ్వినీ వైష్ణవ్ సమాధానమిస్తూ విశాఖపట్నాన్ని డేటా సిటీగా అభివృద్ధి చేస్తామని ఏపీ ప్రభుత్వం తెలిపిందని, అందులో ఏఐ, అడ్వాన్స్‌డ్ ఏఐ రీసెర్చ్ సెంటర్, డిజిటల్ స్కిల్లింగ్ వంటివి ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు చర్చల దశలో ఉందని, డేటా సిటీ ఏర్పాటుకు న్యాయపర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వంతో దఫదఫాలుగా చర్చలు జరుగుతున్నాయని వివరించారు.

# సెక్షన్ 104 రాజ్యాంగ విరుద్ధం

అమరావతి, ఆగస్టు 21(సందేశం టైమ్స్): అప్పటికే జీవిత ఖైదు అనుభవిస్తున్న వ్యక్తి హత్యకు పాల్పడితే ఆయనకు మరణశిక్ష లేదా జీవించి ఉన్నంత కాలం జైలుశిక్ష విధించేందుకు వీలు కల్పిస్తున్న భారతీయ న్యాయ సంహితలోని(బీఎన్ఎస్) సెక్షన్ 104ను రాజ్యాంగవిరుద్ధమైనదిగా ప్రకటించాలని కోరుతూ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. దీనిపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర న్యాయ, హోంశాఖ కార్యదర్శులు, రాష్ట్ర న్యాయ, హోంశాఖ ముఖ్యకార్యదర్శులకు కోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణను వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ పిల్‌ను విశాఖపట్నంజిల్లా చోడవరానికి చెందిన బగ్గు సత్య చంద్రశేఖర్ అనే వ్యక్తి దాఖలుచేశారు. ఆయన తరఫున న్యాయవాది శ్రీకృష్ణ సాయి భార్గవ్ వాదనలు వినిపించారు. సెక్షన్ 104 రాజ్యాంగ విరుద్ధమైనదే కాకుండా ప్రాథమిక హక్కులకు కూడా భంగకరమేనని వాదించారు. "జీవిత ఖైదు అనుభవిస్తున్న వ్యక్తి హత్యకు పాల్పడితే మరణశిక్షను విధించాలని ఐపీసీ సెక్షన్ 303 చెబుతోంది. మిథు వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్



కేసులో ఈ సెక్షన్‌ను రాజ్యాంగవిరుద్ధమైనదని సుప్రీంకోర్టు ప్రకటించింది. కేసు పూర్వపరాలను పరిశీలించి, శిక్ష విధించే విషయంలో న్యాయమూర్తులకు ఉన్న విచక్షణాధికారాన్ని ఇది నిరోధిస్తుందని పేర్కొంది. ఈ సెక్షన్‌ను రద్దుచేసింది. అయితే, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత కూడా ఈ తరహా సెక్షన్‌నే బీఎన్ఎసలో సెక్షన్ 104 రూపంలో కొనసాగిస్తున్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధం." అని వాదించారు.

# వన్‌టౌన్‌లో ఒరిగిన భారీభవనం




ఆగస్టు 21(సందేశం టైమ్స్):వన్‌టౌన్‌లోని వెలంపేట పోస్టాఫీస్‌కు కూతవేటు దూరంలో గల పువ్వల వీధిలో రాత్రి ఐదు అంతస్థుల భవనం పక్కకు ఒరిగింది. దాంతో అందులో నివసిస్తున్న కుటుంబాలవారు, స్థానికులు భీతిల్లారు. జీవీఎంసీ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించడంతో వారంతా హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. ఆ భవంతిలో నివాసం ఉంటున్న వారిని అధికారులు వెంటనే ఖాళీ చేయించారు. రెండేళ్ల క్రితం నిర్మించిన ఈ జీ5 బిల్డింగ్ (కశిరెడ్డి ప్లాజా)లో పది కుటుంబాలవారు నివాసం ఉంటున్నారు. ఆ పక్కనే మూడేళ్ల క్రితం మరో భవంతి (ధరణి ఫంక్షన్ హాల్) నిర్మించారు. ఈ రెండూ అనుమతులకంటే ఎక్కువ అంతస్థులు నిర్మించారు. కొద్దిరోజుల క్రితం కశిరెడ్డి ప్లాజా బిల్డింగ్ కుడి వైపున ఉన్న ఫంక్షన్ హాల్ బిల్డింగ్ పైకి వాలింది. ఇటీవల వర్షాలు కురవడంతో మరింతగా ఒరిగిపోయింది. భవనం పిల్లర్లు బీటలు వారాయి. దీనిని గమనించిన స్థానికులు ఫిర్యాదు చేయడంతో బుధవారం రాత్రి జీవీఎంసీ అధికారులు, పోలీసులు, దక్షిణ శాసనసభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్‌తో అక్కడకు చేరుకున్నారు. పది కుటుంబాల వారిని తక్షణమే ఖాళీ చేయాలని ఆదేశించారు. బిల్డింగ్ యజమానులకు జీవీఎంసీ అధికారులు నోటీసులు జారీచేశారు. పక్కనే ఉన్న భరణి ఫంక్షన్ హాల్ కూడా కొద్దిగా పక్కకు ఒరిగినట్టు అధికారులు గుర్తించారు. కశిరెడ్డి బిల్డింగ్ యజమాని జీ2 అనుమతులు తీసుకొని జీ5 నిర్మాణం చేపట్టారు. ధరణి ఫంక్షన్ హాల్ కూడా జీ2 అనుమతులు తీసుకొని జీ3 నిర్మాణం చేపట్టినట్టు అధికారులు గుర్తించారు.

# ఆ రైతులకూ అన్నదాత నిధులు

అమరావతి, ఆగస్టు 21(సందేశం టైమ్స్): స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కారణంగా 'అన్నదాత సుఖీభవ' పథకం లబ్ధి పొందలేకపోయిన రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు రూ.71.38 కోట్లు విడుదల చేశారు. ఈ పథకం మొదటి విడత కింద ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున 1,04,107 మంది రైతులతో పాటు ఈ–కేవైసీ, ఎన్పీసీఐ క్రమబద్ధీకరించుకున్న మరో 38,658 మంది కలిపి మొత్తం 1,42,765 మంది ఖాతాలకు మంత్రి నిధులు జమ చేశారు. ఈ నెల 2న ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం తూర్పు వీరాయపాలెంలో సీఎం చంద్రబాబు 'అన్నదాత సుఖీభవ' నిధులు విడుదల చేశారు. అప్పట్లో కొన్నిచోట్ల స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఆ ప్రాంతాలకు మినహా రాష్ట్రవ్యాప్తంగా 44.75 లక్షల మంది రైతు కుటుంబాలకు రూ.5వేలు చొప్పున జమ చేశారు. తాజాగా ఎన్నికల కోడ్ ముగియడంతో స్థానిక ఎన్నికలు జరిగిన ప్రాంతాల రైతులకు మంత్రి అచ్చెన్నాయుడు ఇప్పుడు సొమ్ము చెల్లింపులు జరిపారు. కాగా, ఎన్పీసీఐలో మ్యాపింగ్ కాని, వాడుకలో లేని 1,21,422 ఖాతాల్లో 38,658 మంది మాత్రమే క్రమబద్ధీకరణ చేయించుకున్నారని, మిగిలినవారు కూడా మ్యాపింగ్ అయ్యేలా క్షేత్రస్థాయి అధికారులు దృష్టి పెట్టాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ డిల్లీరావు ఆదేశించారు.



# కొత్త జంటకు వరద కష్టాలు




ఆగస్టు 21(సందేశం టైమ్స్):కొత్తగా పెళ్లయిన జంటను వరద కష్టాలు వెంటాడాయి. కాకినాడ జిల్లా గొల్లప్రోలు కొత్త కాలనీకి చెందిన బొడ్డు అపర్ణాదేవికి విశాఖవాసి పానగంటి పార్థసారథితో ఈ నెల 18 తెల్లవారుజామున వివాహమైంది. అత్తవారింటికి వచ్చేందుకు కొత్త జంట గొల్లప్రోలు చేరుకుంది. వరద నీరు అడ్డంకిగా మారింది. సుద్దగడ్డ కాలువపై నిర్మిస్తున్న బ్రిడ్జి పక్కనే ఉన్న ప్రత్యామ్నాయ రోడ్డుపైనా వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీనితో పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తె నిచ్చెన ఎక్కి వంతెన దాటి కాలనీకి చేరుకోవాల్సి వచ్చింది.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత



సందేశం టైమ్స్ : సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు హరితహారం కమిటీ ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మాకే నామ్పర్ అనే కార్యక్రమంలో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రమేష్ తెలిపినారు. పర్యావరణంలో సమతుల్యత ఉన్నప్పుడు జీవరాశి మనుగడకు ఎటువంటి ప్రమాదం రాదని, పర్యావరణంలో సమతుల్యతను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలని, చెట్లు వాతావరణంలో కాలుష్యాన్ని తొలగించి జీవరాశి మనుగడకు తోడ్పడుతాయని తెలిపినారు. తారా కళాశాలలో వనమహోత్సవం లో భాగంగా చెట్లను నాటడమే కాకుండా, అంతకుముందు నాటిన చెట్లకు పాదులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపినారు. పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మన అందరిదని, దానికై మనం కృషి చేసినప్పుడే భవిష్యత్తు తరాల మనుగడ సాధ్యమవుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమములో ఎన్ఎస్ఈ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వాణి, డాక్టర్ సదయ కుమార్ ఇతర అధ్యాపక బృందము ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంతక్రియలో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ...






సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి( ఆగస్టు 21): సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో వట్పల్లి మండలం, దుద్యాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల శ్రీశైలం గారి అకాల మరణ వార్త తెలుసుకొని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ గారు అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు

# స్వర్ణగూడెం కల్వర్టు.. దాటాలంటే కష్టమే



జీలుగుమిల్లి, ఆగస్టు 21(సందేశం టైమ్స్):ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం స్వర్ణవారిగూడెం సమీపంలో ఇటీవల రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా కల్వర్టును నిర్మించారు. పక్కా రోడ్డు పూర్తికాలేదు. తాజా వర్షాలకు ఆ ప్రాంతమంతా పూర్తిగా బురదమయమైంది. వాహనాలు కూరుకుపోతున్నాయి. ఇలా కట్టెల లోడుతో వచ్చిన ట్రాక్టరు బురదలో కూరుకుపోగా, రెండు జేసీబీల సాయంతో బయటికి తీశారు. ఇంతలో మరో మినీ వాహనం బురదలో కూరుకుపోయి చక్రాలు దిగబడ్డాయి. ట్రాక్టరుకు కట్టి బయటకు లాగారు. బస్సుల రాకపోకలకు వీల్లేకపోవడంతో.. తల్లిదండ్రులే తమ పిల్లలను ఎలాగోలా జంగారెడ్డిగూడెం స్కూళ్లకు తీసుకెళ్లారు.

# ఎరువులు ఉన్నా ఇవ్వరేమిటి..?

మార్టూరు, ఆగస్టు 21(సందేశం టైమ్స్): రైతులకు ఇవ్వడానికి మండలంలోని వలపర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో యూరియా, డీఏపీ 20–20 ఎరువులు ఉన్నాయి. కాని ఎరువులు కావాలని సొసైటీ భవనం వద్దకు వెళ్లిన రైతులకు మాత్రం ఎరువులను సరఫరా చేయడం లేదు. సొసైటీ సీఈవో అందుబాటులో ఉండటం లేదని రైతులు చెబుతున్నారు. ఒక వేళ ఆయన ఉన్నా కూడా ఏదో ఒక సాగు చెబుతూ రైతులకు ఎరువులు ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు. దాదాపుగా 15 రోజుల నుండి ఎ రువులు కోసం రైతులు తిరుగుతున్నారు. ఈ సొసైటీ పరిధిలో వలపర్ల, ద్వారకపాడు, జే.పంగులూరు మండలం రామకూరుకు చెందిన రైతులు ఉన్నారు. వారం రోజులు నుంచి అడపాదడపా వర్షాలు కురుస్తుండటంతో ఈ ఏడాది సాగుకు పొలాలను రైతులు సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మొక్కజొన్న, ఇతర పంటలను సాగుచేసే రైతులు



పొలాలకు ఎరువుల కోసం సొసైటీ వద్దకు వెళుతున్నారు. వారికి ఎరువులు లేవని చెప్పడంతో ఎరువుల కొరత ఏర్పడుతోందని వాపోతున్నారు. ఇక యూరియా బస్తా బహిరంగ మార్కెట్లో సుమారు రూ.350 వరకు ధర పలుకుతోంది. సొసైటీ లో రూ.268 రులకే రైతుల చేతికి వస్తోంది. దీంతో ఒక బస్తా యూరియా కొనుగోలులోనే రైతుకు రూ.80లకు పైగానే డబ్బులు ఆదా అవ్వుతున్నాయి. అందువలన రైతులు యూరియా బస్తాలు కోసం సొసైటీ కి వస్తున్నారు. కాని సొసైటీ సీఈవో రైతులకు ఎరువులను ఇవ్వకుండా వాటిని పక్కదోవ పట్టించారని కొంతమంది రైతులు ఆరోపిస్తున్నారు.

# టీ తాగివస్తానని చెప్పి భర్త పరార్

పొదిలి, ఆగస్టు 21(సందేశం టైమ్స్): టీతాగి వస్తానని తెలంగాణ రాష్ట్రం ఆర్మూర్ బస్టాండ్‌లో వదిలేసి పత్తాలేకుండా పోయాడు భర్త. అతని జాడ కోసం తెలంగాణాకు చెందిన ఓ వివాహిత పొదిలి పోలీసులను ఆశ్రయించింది. పొదిలి నగరపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామానికి చెందిన బత్తుల కార్తీక్ బేల్దారి పనుల నిమిత్తం నిజామాబాద్ జిల్లాకు వెళ్లారు. అక్కడ అనూషతో పరిచయం ఏర్పడింది. ప్రేమించుకొన్నారు. కుటుంబపెద్దలను ఎదిరించి వివాహం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కూలినాలీ చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె గర్భం దాల్చింది. ఇటీవల కార్తీక్ తమసమీప బంధువు వేడుకల్లో పాల్గొనేందుకు భార్యతో సహా దర్శి వచ్చారు. అతని కుటుంబ సభ్యులు ఏదో విధంగా అనూషను వదిలించుకొని వస్తే మరో వివాహం జరిపిస్తామని గట్టిగా పట్టుబట్టారు. దీంతో తల్లిదండ్రుల ఒత్తిడికి తలొగ్గిన కార్తీక్ భార్యతోసహా తిరిగి తెలంగాణా రాష్ట్రానికి పయనమై వెళ్లారు. ఆర్మూర్ బస్టాండ్‌లో టీతాగి వస్తానని చెప్పి భార్యను వదిలేసి పత్తాలేకుండా పోయాడు. ఫోన్ చేసినా స్పందించకపోవడంతో ఆమె తిరిగి అత్తగారి ఊరైన పోతవరం చేరుకుంది. ఇంటికిరాగానే తాళం వేసి ఉండటంతో అవాక్కైన ఆమె అత్తామామలకు ఫోన్ చేసింది. రూ. 10లక్షలు తేవాలని వారు ఖరాఖండీగా తేల్చి చెప్పడంతో ఏమిపాలుపోని అనూష బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తామని ఎస్ఐ వేమన తెలిపారు.

# దంపతుల దారుణ హత్య



నల్లజర్ల, ఆగస్టు 21(సందేశం టైమ్స్): తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం ఘం టావారిగూడెంలో అత్తమామలను అత్యంత కర్కశంగా అల్లుడు కత్తితో నరికి చంపిన వైనమిది. ఘంటావారిగూడెం గ్రామానికి చెందిన ఏకుల బాబురావు(55), శారద(50) దంపతులకు నాగే శ్వరి, అప్పారావు సంతానం. నాగేశ్వరికి ఏలూరు జిల్లా దెందులూరు మండలం గంగన్నగూడెం గ్రామానికి చెందిన మారిది కోటేశ్వరరావుతో 15 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి లోకేష్, గిరీష్ ఇద్దరు కుమారులు. నాగేశ్వరికి భర్తతో ఏడాది కిందట విభేదాలు రావడంతో అత్తింటి నుంచి పుట్టింటికి ఇద్దరు కుమారులతో వచ్చి తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. గత నెల భర్త కోటేశ్వరరావు వచ్చి అందరినీ చంపేస్తానని బెదిరించడం తో ఇరుగుపొరుగు వారిని పిలవడంతో అక్కడ నుంచి వెళ్లిపోయాడు.మధ్యాహ్నం 12 గంటలకు బైక్‌పై వచ్చి తన వెంట తెచ్చుకున్న కత్తితో బయట ఉన్న అత్త శారదను అత్యంత పాశవికంగా పీక కోశాడు. తన కళ్ల ఎదుటే ఈ దారు ణం చూసిన భర్త బాబూరావు తప్పించు కునేందుకు లోపలికి వెళుతుండగా ఇంటి ఆవరణలో కత్తితో ఆయన పీక కోశాడు. ఇద్దరు రక్తపు మడుగులో కొట్టుకుని అక్కడికక్కడే మృతి చెందారు. భార్యను చంపేందుకు ప్రయత్నించగా తలుపులు వేసుకుని కేకలు వేయడంతో కోటేశ్వరరావు అక్కడ నుంచి పారి పోయాడు. సంఘటన జరిగిన వెంటనే కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, సీఐ బాలశౌరి, దేవరపల్లి సీఐ నాయక్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీ లించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం ప్రభుత్వా సుపత్రికి తరలించారు. ఈ వృద్ధ దంపతులు ఘంటవారిగూడెం సెంటర్‌లో హోటల్ నడుపుకుంటూ జీవిస్తున్నారు. ఈ దారుణ ఘటనతో గ్రామస్తులు భయందోళన చెందారు. హత్య చేసిన నిందితుడు కోటేశ్వరరావును 24గంటలలోపు పట్టుకుని కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ దేవకుమార్ తెలిపారు.

# అయ్యో... పాపం!



**సంఘటనా స్థలం వద్ద బధువులు, గ్రామస్థులు, ఇన్‌సెట్‌లో మృతిచెందిన చిన్నారులు**

**నీటి గుంతలో సరదాగా స్నానానికి వెళ్లిన విద్యార్థులు**

**%ఆ నీటిలో మునిగిన ఆరుగురు చిన్నారులు మృతి**

**చిగిలిలో విషాదఛాయలు**

కర్నూలు/ఆస్పరి/ఆదోని/ఆదోని రూరల్, ఆగస్టు 21(సందేశం టైమ్స్): అయ్యోపాపం ఎంత ఘోరం జరిగిందంటూ బుధవారం చిగిలిలో జరిగిన విషాద ఘటన ఊరు ఊరినే కన్నీటి శోకసంద్రంలో ముంచేసింది. ఉదయం నుంచి సాయంకాలం దాకా బడిలో గురువులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విన్నారు. తోటి విద్యార్థులతో కలసి సందడి చేశారు. బడి వదలగానే గ్రామ సమీపంలోని ఎర్రగరుసు నీటి గుంతల్లో సరదాగా స్నానాలు చేయాలని అనుకు న్నారో ఏమో.. ఇంటికెళ్లి పుస్తకాల సంచులు పెట్టేసి ఐదు తరగతి చదివే ఏడుగురు విద్యార్థులు ఆ నీటి గుంట వద్దకు చేరు కున్నారు. నీటిలో దిగి క్షణాల్లో ఆనీటిలో మునిగిపోయారు. నీటి మునుగుతూ రక్షించండి.. రక్షించండి..! అంటూ చిన్నా రులు ఆర్తనాదాలు అరణ్య రోధనే అయ్యాయి. ఆరుగురు విద్యార్థులు మృత్యుఒడి చేరారు. గట్టున మరో విద్యార్థి చెప్పడంతో ఈ ఘోరం బయటకు తెలిసింది. లేదంటే ఎప్పటికి తెలిసేదో..! కన్నవాళ్లు, బంధువుల శోకంతో చిగిలి పల్లెవీధులు తడిసి ముద్దాయ్యాయి.

# రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక



నంద్యాల హాస్పిటల్, ఆగస్టు 21(సందేశం టైమ్స్): చాపిరేవుల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి బి.వెంకటయశ్వంత్‌రెడ్డి రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం వీపీ శ్రీనివాసులు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి ఈ నెల 18, 19తేదీల్లో తిరుపతిలో జరిగిన జోనల్‌స్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొని ప్రతిభకనబరచి సిల్వర్‌మెడల్ సాధించాడన్నారు. గుంటూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో విద్యార్థి పాల్గొనన్నుట్లు తెలిపారు. విద్యార్థిని, ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్‌ను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

# డబ్బు కోసమే బాలిక కిడ్నాప్



గిద్దలూరు టౌన్, ఆగస్టు 21(సందేశం టైమ్స్): రాచర్ల మండలం అనుమలవీడు హైస్కూలులో 4వ తరగతి చదువుతున్న మూడమంచు గురుఅంజలి (8 సంవత్సరాలు) అనే బాలికను డబ్బు కోసమే కిడ్నాప్ చేశారని డీఎస్పీ యు.నాగరాజు చెప్పారు.గిద్దలూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాల మేరకు... నిందితులైన ప్రవీణ్‌కుమార్, శివాజీలు వరుసకు సోదరైన గురుదేవి వద్ద ఉన్న కారును రూ. 1.70లక్షలకు కొని, మిగిలిన ఫైనాన్స్‌ను ఈఎంఐలు కట్టుకునేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. వారు కారును తీసుకుని హైదరాబాద్ వెళ్లారు. వారు 6 నెలల వరకు ఈఎంఐలు కట్టకపోవడంతో ఫైనాన్స్ కంపెనీ కారును తీసుకెళ్లిపోయారు. దీంతో ప్రవీణ్, శివాజీ ఆ విషయాన్ని సోదరి గురుదేవికి చెప్పి రూ. 1.70లక్షల డబ్బు తిరిగి ఇవ్వాలని అడగడంతో ఆమె తిరస్కరించారు. ఆమె భర్త పాపయ్య సైతం ఆ విషయం తమకు సంబంధం లేదని చెప్పారు. దీంతో నిందితులు ప్రవీణ్, శివాజీలు బావ వద్ద డబ్బు లాగాలని పథకం వేసుకుని గిద్దలూరు వచ్చి ఈనెల 12న ఉదయం సెల్ఫ్ డ్రైవింగ్ పేరుతో కారును బాడుగకు తీసుకుని అనుమలవీడు హైస్కూలు వద్దకు వెళ్లారు. మేనకోడలి వరుసైన గురుఅంజలిని పాఠశాలకు రావడాన్ని చూసిన నిందితులు పాపను పిలిచి కారులో ఎక్కించుకొని ఒద్దులవాగుపల్లి, రంగారెడ్డిపల్లి మీదుగా హైవేకి చేరుకుని అక్కడ నుంచి మార్కాపురం వైపు బయలుదేరారు. బాలిక కనిపించలేదని పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు అప్రమత్తమై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ విషయాన్ని ఎస్ఐ కోటేశ్వరరావు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఎస్పీ దామోదర్ వెంటనే నంద్యాల, పల్నాడు, కడప జిల్లాల ఎస్పీలతో మాట్లాడి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న నిందితులు బాలికను దేవరాజుగట్టు ప్రాంతంలో వదిలి మరో మార్గంలో పారిపోయారు. ఈ కేసుకు సంబంధించి రూరల్ సీఐ రామకోటయ్య, రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారణ చేపట్టి నిందితులను మంగళవారం గిద్దలూరులోని ప్రతాపరెడ్డి కాలనీలో అరెస్టు చేశారు. కేసును ఛేదించిన సీఐ, ఎస్సైలను, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

# బస్టాండ్‌ను పరిశుభ్రంగా ఉంచాలి



పొదిలి, ఆగస్టు 21(సందేశం టైమ్స్):ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశుభ్రంగా ఉంచాలని ఆర్టీసీ అసిస్టెంట్ డైరెక్టర్ టీ శోభామంజరి అన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించారు. అనంతరం స్త్రీ శక్తి పథ కం ద్వారా ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళలతో మాట్లాడారు. బ స్టాండ్‌లో తాగునీటి వసతులు మెరుగుపరచాలని చెప్పారు. బస్సుల ఫిట్‌నెస్ గురించి గ్యారేజీలో కార్మికులతో మాట్లాడారు. బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా బస్సుల ఫిట్‌నెసతోపాటు సిబ్బంది ప్రవర్తన మారాలన్నారు. డీఎం కార్యాలయంలో పలురకాల సిబ్బందితో మాట్లాడారు. ఆమె వెంట డీఎం శంకరరావు, సీఐ ధనలక్ష్మి ఉన్నారు.

# కందికి కలుపు బెదడ




బెళుగుప్ప ఆగస్టు 21(సందేశం టైమ్స్):ఖరీఫలో సాగు చేసిన కంది పంటకు కలుపు మొక్కల బెడద వెంటాడుతోంది. వేరుశనగ పంటలు సాగు చేసి నష్టాలపాలైన రైతులు నాలుగైదేళ్లుగా ప్రత్యామ్నాయంగా కందిపంట సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ఎర్ర, నల్లరేగడి భూము ల్లో ఈ పంటను సాగు చేస్తున్నారు. మండలంతో పాటు కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాం తాలకు వెళ్లి కౌలుకు తీసుకుని వేలాది ఎకరాల్లో ఈ పంటను సాగు చేస్తున్నారు. మండలంలో ఈ యేడాది పది వేల ఎకరాల్లో ఈ పంటను సాగు చేస్తున్నారు. ఇటీవల ఎడతెరపిలేని వర్షాలు కురుస్తుండటంతో పొలాల్లో కలుపు మొక్కలు విపరీతంగా పెరిగాయి. వాటిని తొలగించడం భారంగా మారుతోంది. సమయం లేదు. తేమ ఎక్కువగా ఉండటంతో గుంటకతో తొలగించడానికి వీలు కావడం లేదు. కూలీలతో కలుపు మొక్కలు తొలగించాలంటే ఆర్థిక భారం పడుతోంది. ఒక్కొక్క కూలీకు రూ. 250 చెల్లించాలి. మొక్కతో పాటు గడ్డి కూడా భారీ పెరిగింది. కంది పైరు ఏపుగా పెరగకుండా ఈ క లుపు మొక్కలు ఆటంకంగా మారుతున్నాయని, దిగుబడి తగ్గే ప్రమాదముందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గడ్డి ప్రభావంతో పచ్చపురుగు కూడా ఆశిస్తుందని వాపోతున్నారు.

# ఘంటావారిగూడెంలో అశ్లీల నృత్యాలు, మద్యం పార్టీ



నల్లజర్ల, ఆగస్టు 21(సందేశం టైమ్స్):తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం ఘంటవారి గూడెం శివారు గుణ్ణం సురేష్ కొబ్బరితోటలో రాత్రి 25 మంది పురుషులు, ముగ్గురు యువతులతో కలసి అశ్లీల నృత్యం చేస్తుండగా నల్లజర్ల సీఐ బాలశౌరి తన బృందం తో దాడి చేసి వారిని అరెస్ట్ చేసినట్టు కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ తెలిపారు. నల్లజర్ల పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆ వివరాలను వెల్లడించారు. ఉం గుటూరు మండలం నారాయణపురం గ్రామా నికి చెందిన గుణ్ణం సురేష్, వెజ్జు వెంకట దుర్గా సుబ్బారావు, ఆగసిస్త నాగ వెంకట దుర్గాప్రసాద్, కిలపర్తి దుర్గాశ్రీనివాస్ మరో 21మంది, తాడేపల్లి గూడెం, రాజమహేంద్రవరం ప్రాంతాలకు చెందిన ముగ్గురు యువతులతో కలిపి గుణ్ణం సురేష్ పుట్టినరోజు సందర్భంగా కొబ్బరితోటలో పార్టీ ఏర్పాటు చేశారు. ఆ తోటలో 'యు' ఆకారం లో టేబుల్స్ వేసుకుని పురుషులు మద్యం సేవిస్తుండగా, యువతులు ఆ ఖాళీ ప్రదేశంలో అశ్లీల నృత్యాలు చేస్తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 4 మద్యం బాటిళ్లు, రూ. 10 వేలనగదు, ఆరు కార్లను స్వాధీ నం చేసుకున్నట్టు డీఎస్పీ దేవకుమార్ తెలిపా రు.

# మేజర్ అయిన యువతిని స్టేట్ హోంలో నిర్బంధించలేరు: హైకోర్టు



హైదరాబాద్, ఆగస్టు 21(సందేశం టైమ్స్): మేజర్ అయిన యువతిని ఆమె అభీష్టానికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వ హోంలో నిర్బంధించలేరని హైకోర్టు స్పష్టంచేసింది. ఆ యువతి ఇష్టప్రకారం నిర్ణయం తీసుకోవాలని, కావాలంటే ఆమెను స్వేచ్ఛగా వదిలేయాలని.. అయితే యువతి సంక్షేమాన్ని ప్రతినెలా పరిశీలించాలని యాదాద్రి భువనగిరి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి ఆదేశాలు జారీచేసింది. స్టేట్‌హోం నుంచి విడుదలైన యువతి ప్రభుత్వ పథకాలు, సహాయం కోసం కోరవచ్చని తెలిపింది. 2018లో బాలికల అక్రమ రవాణా, వ్యభిచారం కేసులో ఓ మహిళపై పోలీసులు కేసు పెట్టారు.ఆమె వద్ద ఉన్న బాలికను స్టేట్‌హోంకు తరలించారు. తర్వాత ఆమహిళపై కేసు వీగిపోయింది. ఇప్పుడామె.. ఆ బాలిక మేజర్ అయిందని.. ఎలాంటి కేసూ పెండింగ్‌లో లేకున్నా యువతిని నిర్బంధించారని హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. యువతి అభీష్టానికి విరుద్ధంగా నిర్బంధించడానికి వీలులేదని.. ఆమె ఇష్టప్రకారం విడుదల చేయాలని మహిళా, శిశు సంక్షేమ శాఖను ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది.

# వానలతో రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం

**7 గంటలు ఆలస్యంగా హుస్సేన్ సాగర్, గౌతమి ఎక్స్‌ప్రెస్**
**పలు రైళ్లను రీషెడ్యూల్ చేసిన దక్షిణ మధ్య రైల్వే**
**ఇంటికన్నెలో 2 గంటలపాటు నిలిచిన 'ఎల్‌టీటీ'**
**తీర్థయాత్రలకు వెళ్లి చిక్కుకుపోయిన తెలంగాణ వాసులు**



హైదరాబాద్ సిటీ, కేసముద్రం, మంచిర్యాల, ఆగస్టు 21(సందేశం టైమ్స్): మహారాష్ట్రలో కురుస్తోన్న భారీ వర్షాల ప్రభావం హైదరాబాద్ నుంచి బయల్దేరే పలు రైళ్ల రాకపోకలపై పడింది. ముంబై నుంచి హైదరాబాద్‌కు రావాల్సిన హుస్సేన్‌సాగర్ ఎక్స్‌ప్రెస్ 10 గంటలు ఆలస్యంగా వచ్చింది. హైదరాబాద్ నుంచి ముంబైకి బయల్దేరాల్సిన హుస్సేన్‌సాగర్ ఎక్స్‌ప్రెస్‌ను 7గంటలు ఆలస్యంగా రాత్రి 9.55గంటలకు రీషెడ్యూల్ చేశారు. ముంబై నుంచి లింగంపల్లికి రావాల్సిన దేవగిరి ఎక్స్‌ప్రెస్ 7గంటలు ఆలస్యంగా వచ్చింది. ఇదే రేక్‌తో కాకినాడకు వెళ్లాల్సిన గౌతమి ఎక్స్‌ప్రెస్‌ను గురువారం ఉదయం 1.30కు(7గంటలు ఆలస్యం) రీషెడ్యూల్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఇంటికన్నె రైల్వేస్టేషన్‌లో విశాఖ నుంచి ముంబై వెళ్లే ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ 2 గంటలపాటు నిలిచిపోయింది. ఇంజన్‌లో సాంకేతిక సమస్య ఏర్పడడంతో వరంగల్ నుంచి కొత్త ఇంజన్ తీసుకువచ్చి అమర్చాక రైలు ముందుకు కదిలింది. దీంతో 2 గంటలపాటు అవ్‌లైనులో వెనుక ఉన్న కొన్ని స్టేషన్ల వరకు రైళ్లు నిలిచిపోయాయి.తీర్థయాత్రలకు వెళ్లిన 28 మంది తెలంగాణ వాసులు భారీ వర్షాల కారణంగా మహారాష్ట్రలో చిక్కుకుపోయారు. మంచిర్యాల, గోదావరిఖనికి చెందిన కొందరు తీర్థయాత్రలో భాగంగా మహారాష్ట్రలోని కొల్హాపూర్ జిల్లా గగన్‌బావడాకు చేరుకోగా వీరి బస్సును పోలీసులు నిలిపివేశారు. వరదల కారణంగా ముందుకు వెళ్లలేరంటూ అక్కడే ఓ దాబా హోటల్ సమీపంలో చిన్న రేకుల షెడ్డులో తాత్కాలిక వసతి ఏర్పాటు చేశారు. అయితే తమకు కనీసం ఆహారం, నీళ్లు కూడా ఇవ్వలేదని, కరెంటు కూడా లేకపోవడంతో భయభ్రాంతులకు గురవుతున్నామని మహిళలు, పిల్లలు కన్నీటి పర్యంతమయ్యారు.

# విద్యార్థుల సంక్షేమం పట్టదా..?



**గురుకులాల నిర్వహణ అధ్వానంగా మారింది**
**సరుకులు సరఫరా చేసే ఏజెన్సీలను రద్దు చేసేందుకు కుట్ర**
**మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**
**గంగాధర ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాల సందర్శన**

గంగాధర, ఆగస్టు 21(సందేశం టైమ్స్):రాష్ట్రంలో గురుకులాల నిర్వహణ అధ్వానంగా మారిందని, విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డికి విద్యారంగం ఎటుపోతున్నదో తెలియడం లేదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విమర్శించారు. విద్యార్థులు అరకొర వసతులతో ఇబ్బంది పడుతున్నా ఆయనకు పట్టదా..? అని ధ్వజమెత్తారు. ప్రభుత్వ విద్యను, విద్యార్థుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. %460 విద్యార్థులు అభ్యసిస్తున్న గంగాధర మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాల అద్దె భవనంలో అసౌకర్యాల మధ్య కొనసాగుతుండగా, నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. జ్వరం, కళ్ల కలకతో బాధపడుతూ గదిలో నేలపైనే పడుకున్న విద్యార్థులను పరామర్శించారు.ఆ తర్వాత మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, గురుకుల పాఠశాలలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు, కోడిగుడ్లు, చికెన్ వంటి వాటిని సరఫరా చేస్తున్న ఏజెన్సీలను రద్దు చేసి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. ఏడాది క్రితం పాఠశాల ఆవరణలో కరెంటు తీగల తెగిపడి విద్యార్థులు గాయపడ్డారని, వాటిని తొలగించాలని కోరినా ఇప్పటి వరకు తొలగించలేదని మండిపడ్డారు. ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప అధికారులు స్పందించరా..? అని ప్రశ్నించారు.

# సోమారంలో రోడ్డంతా బురదమయం.. నాటు వేసి నిరసన తెలిపిన గ్రామస్తులు



సైదాపూర్, ఆగస్టు 21(సందేశం టైమ్స్): సైదాపూర్ మండలంలోని సోమారం గ్రామంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లు బురదమయమయ్యాయి. కాగా గ్రామస్తులు బురదలో నాటు వేసినిరసన తెలిపారు. గ్రామపంచాయతీ ముందున్న పాత సీసీ రోడ్డు, కొత్త సీసీ రోడ్డు మధ్యలో చౌరస్తా సర్కిల్ వద్ద నీళ్లు నిలవడంలోబురదమయమైంది. %దీంతో బురదలో దోమలు వల్ల జ్వరాలకు గురవుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు బురదలో నాటు వేసి నిరసన తెలిపారు. ఈగలు దోమలు చుట్టుపక్కల ఇండ్లలో ఉన్నవాళ్లకు జ్వరాలు వస్తున్నాయని, సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేశారు.


# చెడులోనూ మంచి!

**మేడిగడ్డ కుంగుబాటుతో మంచిర్యాలకు తప్పిన ముంపు**
**నీటి నిల్వను ఆపేయడంతో ప్రవాహానికి తొలగిన అడ్డంకి**
**భారీ వర్షాలు కురుస్తున్నా పట్టణం దరిచేరని వరద నీరు**




మంచిర్యాల, ఆగస్టు 21(సందేశం టైమ్స్): చెడులోనూ మంచి అంటే ఇదేనేమో..! కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు తీవ్ర నష్టమే కలిగించినా.. మంచిర్యాల ప్రజలకు మాత్రం ఓ రకంగా మేలు చేసిందని చెప్పవచ్చు. మేడిగడ్డ కుంగుబాటు మంచిర్యాలను వరద ముంపు బాధ నుంచి తప్పించింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన నాటి నుంచి వర్షాకాలంలో మంచిర్యాలను వరదలు చుట్టుముట్టడం ఆనవాయితీగా మారింది. గోదావరి ఉప్పొంగిన ప్రతిసారి మంచిర్యాల జలమయం అయ్యేది. 2022 నుంచి మంచిర్యాలలో ఇదే పరిస్థితి.కానీ, ప్రస్తుతం కొద్ది రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నా, గోదావరి ఉప్పొంగి ప్రవహిస్తోన్న వరదలు మంచిర్యాల దరిదాపులకు రాలేదు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటే ఇందుకు కారణంగా తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగినప్పటి నుంచి అధికారులు అందులో నీటిని నిల్వ చేయడం లేదు. దీంతో గోదావరి ప్రవాహానికి అడ్డు తొలగిపోయి బ్యారేజీలోకి వచ్చిన నీరంతా ఎప్పటికప్పుడు దిగువకు వెళ్లిపోతోంది. దీంతో మంచిర్యాలకు వరద ముంపు తప్పింది.

# వృద్ధురాలి దారుణ హత్య.. చెత్తకుప్పలో పడేసిన యువకులు




గంగాధర, ఆగస్టు 21(సందేశం టైమ్స్):గంగాధర మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలి దారుణ హత్య మండలంలో కలకలం రేపింది. పోలీసుల కథనం మేరకు గంగాధర మండల కేంద్రానికి చెందిన పెగుడ మల్లవ్వ అనే వృద్ధురాలు ఈనెల 16వ తేదీన ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో మల్లవ్వ కుటుంబ సభ్యులు గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వృద్ధురాలు అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసి పోలీసులు విచారణ మొదలుపెట్టారు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక పరిజ్ఞానం, సీసీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు నిందితులను గుర్తించారు. %గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామానికి చెందిన గంగరాజు అనే యువకుడి సూచన మేరకు కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన దేవునూరి సతీష్, దేవనూరి శ్రావణ్ అనే యువకులు మల్లవ్వను కిడ్నాప్ చేసి గంభీరావుపేట శివారులోని పెద్దమ్మ స్టేజి వద్దకు తీసుకెళ్లారు. అక్కడ వృద్ధురాలు మల్లవ్వను హత్య చేసి ఆమెపై ఉన్న ఆభరణాలను దోచుకుని, శవాన్ని చెత్తకుప్పలో పడవేసి వెళ్లిపోయారు. సీసీ ఫుటేజీ, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితులు దేవునూరి సతీష్, దేవనూరి శ్రావణ్ ను పోలీసులు అరెస్టు చేసి వారి నుండి స్విఫ్ట్ డిజైర్ కారు, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దేవనూరి సతీష్ పై కొత్తపల్లి పోలీస్ స్టేషన్లో గంజాయి కేసు, కొట్లాట కేసు నమోదై విచారణలో ఉన్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు గంగరాజు, మరికొందరు సహచరులు పరారీలో ఉన్నట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. గంగరాజు దొరికితే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉందని తెలిపారు. కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐ వంశీకృష్ణ పోలీసు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు.


## పెండింగ్ బిల్లులు ఇవ్వకుంటే ఆత్మహత్య తప్పదు.. ఎంఈవోకు సమర్పించిన వినతి పత్రంలో కాంట్రాక్టర్



ధన్వాడ ఆగస్టు 21(సందేశం టైమ్స్):మన ఊరు– మనబడి పథకం కింద పాఠశాల మరమ్మతు పనులకు సంబంధించిన బిల్లులు ఇవ్వకుంటే ఆత్మహత్య( తప్పదని ఓ కాంట్రాక్టర్ ఏకంగా ఎంఈవోకు వినతి పత్రం అందజేశారు. %నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం మందిపల్లి తండాకు చెందిన సురేష్ నాయక్ మన ఊరు మనబడి పథకం కింద తండాలోని పాఠశాల మరమ్మతులకు రూ. 5.25 లక్షలు ఖర్చుచేశాడు. ఇందులో రూ. 3 లక్షలు ఇది వరకే మంజూరుకాగా మరో రూ. 2 లక్షల బిల్లులు రావాల్సి ఉంది. రెండు సంవత్సరాల నుంచి పెండింగ్ బిల్లుల కోసం అధికారుల చుట్టూ తిరిగినా ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో తనకు పెండింగ్ బిల్లు ఇవ్వకపోతే తాను ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉందని వాపోయాడు.మండలంలోని మందిపల్లి పాత తండాకు చెందిన సురేష్ నాయక్, విద్యా కమిటీ చైర్మన్ రాజు నాయక్తో కలిసి స్థానిక ఎంఈవో గాయత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. తన భార్య వద్ద ఉన్న మూడు తులాల బంగారాన్ని కుదువబెట్టి మరమ్మతు పనులు చేశానని , ఇంతవరకు బిల్లు రాక అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నానని లేఖలో వాపోయాడు.



# క్రీడావార్తలు



## సంజూ స్థానానికి ఎసరు




న్యూఢిల్లీ: కెప్టెన్‌గా తొలి సిరీస్‌లోనే ఇంగ్లండ్‌పై భారత జట్టును శుభ్‌మన్ గిల్ అద్భుతంగా నడిపించాడు. నాయకత్వ బాధ్యతలను సమర్థంగా నిర్వహించడంతోపాటు బ్యాటర్‌గానూ అదరగొట్టాడు. ఈనేపథ్యంలో..ఏడాదిగా 'పొట్టి' జట్టుకు దూరంగా ఉన్న గిల్‌ను ఆసియా కప్ టీ20 టోర్నీకి టీమిండియాలో చోటు కల్పించడమేకాదు..వైస-కెప్టెన్‌గానూ నియమించారు. మరోవైపు ఆసియా కప్‌నకు సంజూ శాంసన్ జట్టులో చోటు లభించింది. కానీ గిల్‌ను వైస్-కెప్టెన్ చేయడంతో తుది జట్టులో సంజూకు స్థానంపై చర్చ మొదలైంది. ఆసియా కప్‌లో భాగంగా ఒమన్‌తో జరిగే తొలి మ్యాచ్‌లో అభిషేక్ శర్మతో కలిసి గిల్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశం ఎక్కువగా ఉంది. తర్వాత బ్యాటింగ్ ఆర్డర్‌లో తిలక్ వర్మ, సూర్యకుమార్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ వస్తారు. ఈ క్రమంలో చూస్తే టాపార్డర్‌లో సంజూకు చోటెక్కడనే ప్రశ్న తలెత్తుతోంది. కాగా..టీ20 జట్టుకు గిల్‌ను ఎంపిక చేయడంపై మాజీ స్పిన్నర్ అశ్విన్ విమర్శల బాణాలు ఎక్కుపెట్టాడు. 'భవిష్యత్‌లో అన్ని ఫార్మాట్లకు గిల్‌ను కెప్టెన్‌గా జట్టు యాజమాన్యం భావిస్తుండొచ్చు. కానీ ఒకడే అన్ని ఫార్మాట్లకు సారథిగా ఉండనవసరంలేదు' అని వ్యాఖ్యానించాడు. 'గిల్‌ను వైస్-కెప్టెన్‌గా ప్రకటించడం విచారకరం. అతడు ఓపెనర్‌గా వస్తాడు. అందువల్ల సంజూ స్థానానికి ముప్పు ఏర్పడినట్టే' అని అశ్విన్ అభిప్రాయపడ్డాడు.టీ20 జట్టులో చోటుకు ఐపీఎల్ ప్రదర్శనే ప్రామాణికమని కోచ్ గంభీర్ గతంలో స్పష్టంజేశాడు. ఆ కోణంలో చూస్తే ఆసియా కప్‌నకు ఆ ఆటగాళ్లు ఎందుకు ఎంపిక కాలేదనే చర్చ నడుస్తోంది. శ్రేయాస్ అయ్యర్, సాయి సుదర్శన్, కేఎల్ రాహుల్, ప్రసిద్ధ్ కృష్ణ ఈసారి ఐపీఎల్‌లో ఎలా రాణించారో చూశాం. వీరెవరూ తాజా ఆసియా కప్ జట్టులో లేరు. ఇక ప్రసిద్ధ్ కృష్ణను కంటితుడుపుగా స్టాండ్‌బైగా ఎంపిక చేశారు.

## హర్మన్‌ప్రీత్ సారథ్యంలో



న్యూఢిల్లీ: ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌కు భారత జట్టును బుధవారం ప్రకటించారు. ఈనెల 29 నుంచి వచ్చేనెల 7 వరకు బిహార్‌లోని రాజ్‌గిర్‌లో ఈ మెగా ఈవెంట్ జరగనుంది. ఇందులో పాల్గొనే 18 మందితో కూడిన భారత జట్టును రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ముందుండి నడిపించనున్నాడు. కాగా, జట్టులో పెద్దగా మార్పులు లేవు. కాకపోతే ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనకు దూరమైన మిడ్‌ఫీల్డర్ రాజిందర్ సింగ్, ఫార్వర్డ్ ఆటగాళ్లు శిలానంద్ లక్రా, దిల్‌ప్రీత్ సింగ్ తిరిగి జట్టులోకి వచ్చారు. ఇక.. ఆసియా కప్‌లో విజేతగా నిలిచిన జట్టుకు వచ్చే ఏడాది ఆగస్టులో నెదర్లాండ్స్, బెల్జియం వేదికలుగా జరిగే ప్రపంచ కప్‌నకు నేరుగా బెర్త్ దక్కనుంది.

## రోహిత్‌కు రెండో ర్యాంక్



దుబాయ్: ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాడు శుభ్‌మన్ గిల్ అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. బుధవారం విడుదల చేసిన తాజా ర్యాంకుల జాబితాలోని బ్యాటింగ్ విభాగంలో గిల్ 784 పాయింట్లతో టాప్‌లో ఉన్నాడు. చాంపియన్స్ ట్రోఫీ విజయం తర్వాత భారత్ ఒక్క వన్డే కూడా ఆడలేదు. అయితే, పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ ఆజమ్‌ను వెనక్కునెట్టిన రోహిత్ రెండో ర్యాంక్‌కు చేరుకోగా.. కోహ్లీ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. కాగా, ర్యాంక్‌లు విడుదల చేసినప్పుడు రోహిత్, కోహ్లీ పేర్లు కనిపించకపోవడంతో ఫ్యాన్స్ షాకయ్యారు. వీరిద్దరూ వన్డేలకు కూడా వీడ్కోలు పలికారనే ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే, ఐసీసీ వీటికి ఫుల్‌స్టాప్ పెట్టింది. సాంకేతిక కారణాలతోనే వీరి ర్యాంక్‌లు కొంతసేపు కనిపించలేదని వివరణ ఇచ్చింది. బౌలర్ల విభాగంలో స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మూడో ర్యాంక్‌కు పడిపోగా.. దక్షిణాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహారాజ్ టాప్‌నకు చేరుకొన్నాడు. టీ20ల్లో అభిషేక్ శర్మ, తిలక్ వర్మ టాప్-2లో కొనసాగుతున్నారు. కెప్టెన్ సూర్యకుమార్ 6వ, జైస్వాల్ 10వ స్థానాల్లో నిలిచారు.

## అనంత్ గోల్డెన్ షూట్



షిమ్‌కెంట్ (కజకిస్థాన్): ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత తొలి స్వర్ణం దక్కించుకుంది. పురుషుల స్కీట్ విభాగంలో అనంత్‌జీత్ సింగ్ నరూక అగ్రస్థానంలో నిలిచాడు. ఇక..పిస్టల్ విభాగంలో భారత్ మరో కాంస్యం సాధించింది. బుధవారం ఉత్కంఠ భరితంగా జరిగిన పురుషుల స్కీట్ ఫైనల్లో అనంత్‌జీత్ 57-56 స్కోరుతో ఆసియా క్రీడల మాజీ చాంపియన్ మన్సూర్ అల్ రషీది (కువైట్)ని ఓడించి స్వర్ణం చేజిక్కించుకున్నాడు. అలీ అహ్మద్ (ఖతార్) కాంస్యం అందుకున్నాడు. ఇక పిస్టల్ కేటగిరీలో భారత్ ఖాతాలో మరో పతకం చేరింది.. 10 మీటర్ల మిక్స్‌డ్ టీమ్ విభాగంలో సౌరభ్ చౌధరి/సురుచి ఇందర్ సింగ్ ద్వయం కాంస్యం సొంతం చేసుకుంది. కాంస్య పోరులో భారత జంట 17-9 స్కోరుతో తైపీ జోడీ లియు హెంగ్/ సియాంగ్ చెన్‌పై గెలుపొందింది. చైనా స్వర్ణం, దక్షిణ కొరియా రజతం అందుకున్నాయి. జూనియర్ పురుషుల 10 మీ. ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ కేటగిరీలో భారత్‌కు చెందిన వనిష్క చౌధరి/గవిన్ ఆంథోనీ జంట 16-14 స్కోరుతో కొరియా ద్వయం కిమ్ యేజిన్/కిమ్ దూయోన్‌ని ఓడించి కాంస్యం కైవసం చేసుకుంది.

## బ్రస్సెల్స్ ఈవెంట్‌కు నీరజ్ చోప్రా దూరం




న్యూఢిల్లీ: ప్రతిష్టాత్మక డైమండ్ లీగ్ (డీఎల్) ఫైనల్స్‌కు ఇప్పటికే అర్హత సాధించిన భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా.. డీఎల్ తుది అంచె బ్రస్సెల్స్ ఈవెంట్‌కు దూరమయ్యాడు. డైమండ్ లీగ్‌లో భాగంగా మొత్తం నాలుగు అంచెల్లో పోటీలు జరుగుతాయి. ఇప్పటికే మూడు ముగిశాయి. ఆఖరిదైన బ్రస్సెల్స్ టోర్నమెంట్ శుక్రవారం బెల్జియంలో జరగనుంది. ఇక.. డైమండ్ లీగ్ ఫైనల్స్ ఈనెల 28న స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌లో జరగనుంది.

## అమ్మాయిల శుభారంభం




థింపు (భూటాన్): శాఫ్ దక్షిణాసియా ఫుట్‌బాల్ సమాఖ్య (శాఫ్) అండర్-17 మహిళల ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో భారత్ శుభారంభం చేసింది. బుధవారం జరిగిన తమ తొలి మ్యాచ్‌లో భారత్ 7-0తో నేపాల్‌ను చిత్తుగా ఓడించింది. నిరా చాను (25వ, 56వ), అభిస్త బాస్నెట్ (16వ, 41వ), అనుష్క (37వ, 62వ) తలో రెండు గోల్స్ సాధించగా.. కెప్టెన్ జులన్ (45ఒ1వ నిమిషం) మరో గోల్ చేసింది.

## సెమీస్ లో జెస్సికా జోడీ



న్యూయార్క్: యూఎస్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ చాంపియన్‌షిప్‌లో టాప్ సీడ్ జెస్సికా పెగుల, డేనియల్ కొలిన్స్ జోడీలు సెమీస్‌కు చేరుకొన్నాయి. క్వార్టర్స్‌లో అమెరికా-బ్రిటన్ జంట పెగుల-జాక్ డ్రేపర్ 4-1, 4-1తో ఆండ్రీవ-మెద్వెదెవ్ జంటపై గెలిచింది. అమెరికా జోడీల మధ్య జరిగిన మరో మ్యాచ్‌లో కొలిన్స్-క్రిస్టియన్ హ్యారిసన్ 4-1, 5-4(2)తో టేలర్ టౌన్‌సెండ్-షెల్టన్‌పై గెలిచి ఫైనల్-4కు అర్హత సాధించింది. సెమీస్‌లో మూడో సీడ్ ఇగా స్వియటెక్-కాస్పర్ రూడ్‌తో జెస్సికా పెగుల జంట, డిఫెండింగ్ చాంప్ సారా ఎరాని-ఆండ్రియా వవస్సోరి జోడీతో కొలిన్స్-హ్యారిసన్ ద్వయం అమీతుమీ తేల్చుకోనుంది.రదుకాను జంటకు షాక్..: భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఎమ్మా రదుకాను-కార్లోస్ అల్కారజ్ జంటకు తొలి రౌండ్‌లోనే చుక్కెదురైంది. బ్రిటన్-స్పెయిన్ జోడీ రదుకాను-అల్కారజ్ 2-4, 2-4తో టాప్ సీడ్ పెగుల-డ్రేపర్ చేతిలో, సెర్బియా జోడీ జొకోవిచ్-ఓల్గా డానిలోవిచ్ 2-4, 3-5తో మిర్రా ఆండ్రీవ-డానిల్ మెద్వెదెవ్ చేతిలో ఓడింది. జ్వెరెవ్-బెలిందా బెనిసిక్ 0-4, 3-5తో కొలిన్స్-హ్యారిసన్ చేతిలో చిత్తయింది.హగ్‌కు నో: మ్యాచ్ ముగిసిన తర్వాత బ్రిటన్ ప్లేయర్ డ్రేపర్‌కు రదుకాను హగ్ ఇవ్వకపోవడం చర్చనీయాంశంగా మారింది. డ్రేపర్ హగ్ ఇవ్వడానికి ప్రయత్నించినా.. రదుకాను ఇష్టం లేనట్టుగా తప్పుకొంది. రదుకాను ఎందుకు ఇలా వ్యవహరించిందనేది ఎవరికీ అర్థం కాలేదు. అయితే, మ్యాచ్‌లో డ్రేపర్ తనను లక్ష్యంగా చేసుకొని ఆడడంపై రదుకాను కినుక వహించినట్టు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

## రోహిత్, కోహ్లీ స్థానాలు గల్లంతు.. షాకిస్తున్న ఐసీసీ వన్డే ర్యాంకింగ్..



టీమిండియా దిగ్గజ క్రికెటర్లు విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ ఇప్పటికే అంతర్జాతీయ టీ-20, టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. టీమిండియా తరపున వన్డేలు మాత్రమే ఆడుతున్నారు. వన్డే ఫార్మాట్‌లో అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. ఐసీసీ వారం రోజుల క్రితం ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో రోహిత్ శర్మ ఏకంగా రెండో స్థానం దక్కించుకోగా, విరాట్ కోహ్లీ నాలుగో స్థానంలో నిలిచాడు. అయితే వారం రోజులు తిరిగే సరికి సీన్ మారిపోయింది. ఐసీసీ తాజాగా ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో మాత్రం వీరిద్దరికీ స్థానం దక్కలేదు ఐసీసీ తాజాగా ప్రకటించిన వన్డే బ్యాటర్ల లిస్ట్‌లో గత వారం మాదిరిగానే తాజాగా కూడా శుభ్‌మన్ గిల్ (784 పాయింట్లు) తొలి స్థానంలో ఉన్నాడు. గత వారం రోహిత్ శర్మ 756 పాయింట్లతో వన్డే ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో ఉన్నట్టు ఐసీసీ ప్రకటించింది. అయితే తాజాగా రోహిత్ శర్మ పేరును పూర్తిగా తొలగించి గత వారం మూడో స్థానంలో ఉన్న పాక్ బ్యాటర్ బాబర్ ఆజమ్‌ను తాజాగా రెండో స్థానానికి ప్రమోట్ చేసింది. ఇక, గత వారం 736 పాయింట్లతో నాలుగో స్థానంలో న్న కోహ్లీ పేరు కూడా తాజాగా గల్లంతైంది.

# బిజినెస్



## కస్టమర్లకు మరోసారి జియో షాక్.. రూ.799 ప్లాన్ తొలగింపు..




%భారతదేశపు అతిపెద్ద టెలికాం సర్వీస్ ప్రొవైడర్ అయిన రిలయన్స్ జియో కస్టమర్లకు మరోసారి భారీ షాకిచ్చింది. ఇప్పటికే రూ.249 ప్రీపెయిడ్ ప్లాన్‌ను రద్దు చేసిన జియో.. రూ.799 రీఛార్జ్ ప్లాన్‌ను మై జియో యాప్ నుంచి తొలగించింది. జియోలో ఇది అత్యంత ప్రజాదరణ పొందిన ప్లాన్‌లలో ఒకటి. ఈ ప్రీపెయిడ్ ప్లాన్ ప్రతిరోజూ హై-స్పీడ్ డేటాను, 84 రోజుల వ్యాలిడిటీ, అపరిమిత కాలింగ్, రోజుకు 100 %ూమీా%లను అందించేంది. ఈ ప్లాన్ మొత్తం వ్యవధిలో డేటాను వాడుకునేందుకు అవకాశం ఉండేది. ఎయిర్‌టెల్ తన రూ.249 రీఛార్జ్ ప్లాన్‌ను రూ.299కి మార్చిన వెంటనే జియో ఈ మార్పు ప్రకటించడం గమనార్హం.ఇప్పటి వరకు జియో రూ.799 ప్లాన్‌లో వినియోగదారులు 84 రోజుల పాటు రోజుకు 1.5%+దీ% డేటా, అపరిమిత కాలింగ్, అలాగే రోజుకు 100 %ూమీా%లు పొందుతున్న విషయం తెలిసిందే. అయితే ఇవే ప్రయోజనాల కోసం కస్టమర్లు రూ.889 ప్లాన్‌ను ఎంచుకోవాల్సిన అవసరం ఉంటుంది. అదనంగా, ఈ ప్లాన్ ద్వారా జియోసావన్ ప్రో సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా లభిస్తుంది. అంతేకాదు, రూ.666 ప్రీపెయిడ్ ప్లాన్ కూడా ఒక మంచి ప్రత్యామ్నాయంగా అందుబాటులో ఉంది. ఇందులో 70 రోజుల పాటు రోజుకు డేటా, అన్‌లిమిటెడ్ కాల్స్, 100 లతో పాటు, జియోసినిమా, డిస్నీ హాట్‌స్టార్ మొబైల్/టీవీ సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా లభిస్తుంది.కానీ, జియో ప్రస్తుతం సేవలను కేవలం % లేదా అంతకంటే అధిక డేటా ప్రయోజనాలున్న ప్లాన్లకే పరిమితం చేస్తోంది. అంటే,ఋఎ% డేటా ఉన్న ప్లాన్లకు 5%+% సదుపాయం లభించదు. అయితే, టెలికాం సంస్థలు వరసగా రీఛార్జ్ ధరలు పెంచుకుంటూ పోవడంపై వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు కస్టమర్ల నుంచి వచ్చే సగటు ఆదాయాన్ని పెంచే దిశగా జియో అడుగులు వేస్తోందని.. అందుకే రూ.249, రూ.799 వంటి మధ్యమ స్థాయి ప్లాన్లను తొలగించినట్లు మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## మళ్లీ తగ్గిన బంగారం ధరలు.. నేటి రేట్స్ ఎలా ఉన్నాయంటే..




ఇంటర్నెట్ డెస్క్: బండారంపై పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి గుడ్ న్యూస్. దేశంలో బంగారం ధరల్లో మళ్లీ తగ్గుదల నమోదైంది. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,140గా ఉంది. 22 క్యారెట్‌ల 10 గ్రాముల బంగారం ధర రూ. 91,790గా ఉంది. ఇక కిలో వెండి ధర రూ.1,14,900కు చేరుకుంది. 10 గ్రాముల ప్లాటినం ధర కూడా స్వల్పంగా తగ్గి రూ.37,220కు చేరుకుంది.

## గోద్రెజ్ అషిటక కలుపు నాశని




: గోద్రెజ్ ఆగ్రోవెట్ కంపెనీ మరో సరికొత్త ఉత్పత్తిని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసింది. 'అషిటక' పేరుతో విడుదల చేస్తున్న ఈ మందు మొక్కజొన్న పంటలో కలు పు మొక్కల నివారణకు బాగా పని చేస్తుందని కంపె నీ పంటల సంరక్షణ వ్యాపార విభాగం సీఈఓ ఎన్‌కే రాజవేలు చెప్పారు. మొక్కజొన్న పంట రెండు నుంచి నాలుగు ఆకుల దశలో ఉన్నపుడు ఈ మందు పిచికారీ చేస్తే ఫలితం మరింత మెరుగ్గా ఉంటుందన్నారు. ఈ నెలాఖరు నుంచే తెలుగు రాష్ట్రాల్లోని తమ డీలర్లకు ఈ మందు సరఫరా ప్రారంభమవుతుందన్నారు. తెలంగాణ సహా దేశంలో వెయ్యికి పైగా పంట పొలాల్లో పరీక్షల తర్వాత ఈ కలుపు నాశని మందును విడుదల చేస్తున్నట్టు రాజవేలు చెప్పారు. జపాన్ కేంద్రంగా పనిచేసే ఐఎసకే అభివృద్ధి చేసిన ఈ మందును గోద్రెజ్ ఆగ్రోవెట్, ప్రస్తుతం అమెరికా నుంచి దిగుమతి చేసుకుని రైతులకు సరఫరా చేయనుంది. ప్రభుత్వ అనుమతులు లభించిన వెంటనే దేశంలోనే ఈ మందును తయారు చేయబోతున్నట్టు చెప్పారు. ఎకరా మొక్కజొన్న చేనుకు సరిపోయేలా ఒకే ప్యాక్‌లో 50 ఎంఎల్ 'అషిటక' కీలక ఔష??ధాన్ని 400 ఎంఎల్ సర్ఫాక్టెంట్‌తో కలిపి రూ.1,800కు విక్రయించనున్నట్టు రాజవేలు చెప్పారు.

## ఎస్‌బీఐ కొత్త స్కీం.. 90 పైసల వడ్డీతో పర్సనల్ లోన్, రూ. 50 లక్షల బీమా.. ఎవరెవరు అర్హులంటే?

%2025 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త పర్సనల్ లోన్ స్కీం ప్రారంభించింది. అగ్నిపథ్ పథకం కింద భారత సైన్యంలో నియమితులైన స్త్రీ, పురుషుల కోసం ప్రత్యేక వ్యక్తిగత రుణ పథకాన్ని ప్రారంభించింది. అగ్నివీర్స్‌కు బహుమతిని అందించిన ఈ పథకం కింద కేవలం రూ.90 పైసల వడ్డీకే వ్యక్తిగత రుణాలు అందిస్తోంది. అంతేకాకుండా, ప్రాసెసింగ్ రుసుమును కూడా మాఫీ చేస్తున్నట్లు ప్రకటించింది. అంటే, ఈ పథకం కింద లోన్ తీసుకున్నవారికి రూ.50 లక్షల వరకూ బీమా సైతం లభిస్తుంది. ఇంతకీ, ఈ రుణం ఎలా పొందాలంటే..ఎస్‌బీఐ అగ్నివీర్ యోజన లోన్ పథకం కిందలో జీతం ఖాతా ఉన్న అగ్నివీర్ సిబ్బంది ఎటువంటి ఇబ్బంది లేకుండా రూ.4 లక్షల వరకు వ్యక్తిగత రుణాన్ని సులభంగా పొందవచ్చని ఎస్‌బీఐ తెలిపింది. తక్కువ వడ్డీకి పర్సనల్ లోన్ ప్లస్ అద్భుతమైన ప్రయోజనాలు దక్కుతాయని ప్రకటించింది. దేశరక్షణ కోసం అహర్నిశలు పాటుపడుతున్న సైనికులు, వారి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టి ఉంచుకుని ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు వెల్లడించింది.లో శాలరీ అకౌంట్స్ ఖాతాలు కలిగి ఉన్న అగ్నివీర్ సిబ్బందికి ఈ ప్రత్యేక పథకం




అందుబాటులోకి వచ్చింది. ఈ పథకం ద్వారా అగ్నివీర్ సిబ్బందికి ఎటువంటి పూచీకత్తు లేకుండా రూ. 4 లక్షల వరకు రుణం అందుతుంది. అంతేకాకుండా, ప్రాసెసింగ్ రుసుము పూర్తిగా మాఫీ చేస్తారు. తిరిగి చెల్లించే కాలం 'అగ్నిపథ్ రిక్రూట్‌మెంట్ ప్రోగ్రామ్' మాదిరిగానే ఉంటుంది.

## జీవిత ఆరోగ్య బీమా ఇక చవక




న్యూఢిల్లీ: బీమా సేవలను చవకగా అందుబాటులోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వ్యక్తిగత జీవిత, ఆరోగ్య బీమా పాలసీలను జీఎసటీ నుంచి మినహాయించాలని మోదీ సర్కారు ప్రతిపాదించింది. బిహార్ ఉప ముఖ్యమంత్రి, బీమాపై ఏర్పాటైన మంత్రుల బృందం (జీఓఎం) కన్వీనర్ సామ్రాట్ చౌదరి బుధవారం ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై 18% జీఎసటీ ఉంది. బీమా జీఓఎం బుధవారం సమావేశమై కేంద్రం తాజా ప్రతిపాదనపై చర్చించింది. అన్ని రాష్ట్రాల మంత్రులు ఇందుకు సుముఖత వ్యక్తం చేశారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, జీఓఎం సభ్యులు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అయితే, జీఎస్‌టీ మినహాయింపు ప్రయోజనాలు కస్టమర్లకు చేరేలా చూడాలని జీఎసటీ మండలిని సభ్యులు కోరినట్టు ఆయన చెప్పారు. ఇందుకు అవసరమైన విధానాన్ని జీఎసటీ మండలి నిర్ణయిస్తుందన్నారు. ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై జీఎసటీ మినహాయింపుతో వార్షిక పన్ను రాబడి రూ.9,700 కోట్ల మేర తగ్గవచ్చన్నారు.జీఎసటీ మండలికి త్వరలోనే నివేదికను సమర్పించనున్నట్లు జీఓఎం సమావేశం అనంతరం సామ్రాట్ చౌదరి తెలిపారు. రాష్ట్ర మంత్రుల అభిప్రాయాలతో పాటు కొందరు వ్యక్తపరిచిన ఆందోళనలను సైతం నివేదికలో చేర్చనున్నట్లు ఆయన చెప్పారు. పన్ను మినహాయింపుపై జీఎసటీ మండలి తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు.

## చాట్ జీపీటీ గో ప్లాన్




న్యూఢిల్లీ: ఓపెన్ ఏఐ సంస్థ భారత వినియోగదారుల కోసం నెలకు రూ.399 ధరతో 'చాట్ జీపీటీ గో సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ప్రారంభించింది. అత్యాధునిక ఏఐ టూల్స్‌ను దేశవ్యాప్తంగా మరింత మందికి సరసమైన ధరల్లో అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో ఈ కొత్త సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ప్రారంభించినట్టు తెలిపింది. జీపీటీ–5తో ఈ చాట్ జీపిటీ గో పథకం నడుస్తుంది. ఉచిత చాట్ జీపీటీతో పోలిస్తే ఈ కొత్త సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ద్వారా సబ్‌స్క్రైబర్లు భారతీయ భాషల్లో పదింతల సందేశాలు, ఇమేజిలు సృష్టించవచ్చు. ఫైల్స్, ఇమేజిల అప్‌లోడ్ కోసం పదింతలు పెంచుకోవచ్చ ని ఓపెన్ ఏఐ తెలిపింది. ఈ పథకాలు అన్నిటికి యూపీ ఐ చెల్లింపులు సైతం అనుమతిస్తున్నట్టు ప్రకటించింది.

## 25000 పైన నిఫ్టీ ఐదో రోజూ మార్కెట్ ముందుకే

ముంబై: స్థూల ఆర్థిక గణాంకాలు సానుకూలంగా ఉండడంతో పాటు దేశీ య సంస్థల పెట్టుబడులు అందించిన ఊతంతో ఈక్విటీ మార్కెట్ ఐదో రోజు కూడా ర్యాలీని కొనసాగించింది. బుధవారం సెన్సెక్స్ 213.45 పాయింట్ల లా భంతో 81,857.84 వద్ద ముగియగా నిఫ్టీ 69.90 పాయింట్ల లాభంతో 25,050.55 వద్ద ముగిసింది. సెన్సెక్స్ షేర్లలో 15 లాభాలతో ముగియగా ఇన్ఫోసిస్ 3.88%, టీసీఎస్ 2.69% లా భంతో ముందు వరుసలో నిలిచాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్‌ఐఐ) మంగళవారం రూ.634.26 కోట్ల విలువ గల అమ్మకాలు జరిపారు. %రీగల్ రీసోర్సెస్ లిస్టింగ్ జోరు: బుధవారం లిస్టింగ్ అయిన రీగల్ రీసోర్సెస్ షేరు 29% లాభంతో ముగిసింది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006